

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984

చైతన్య కాలేజ్

Cell: 93908 22625

ONE SITTING (For Discontinued)

B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS



డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 105 | ది. 25-7-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 105 | Date : 25-7-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# 'తల్లికి వందనం'తో ఆర్థిక ఊరట

- ప్రభుత్వ స్కూళ్లో మంచి విద్య...నాణ్యమైన భోజనం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో ముఖాముఖిలో ఆదివాసీ మహిళలు









**రంపచోడవరం, జూలై 24 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతిబిడ్డకు ఆర్థిక సాయం అందుతుండటంతో తమకు విద్యా ఖర్చుల భారం గణనీయంగా తగ్గిందని గిరిజన మహిళలు అన్నారు. ఈ పథకం తమ పిల్లల చదువుకు ఎంతో అండగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శుక్రవారం పోలవరం జిల్లా రంపచోడవరంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రికి ఆదివాసీ మహిళలు సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సరస్వతి దేవికి పూలమాల సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**'తల్లికి వందనం' లబ్ధిదారులతో ఆత్మీయ సంభాషణ..** 'తల్లికి వందనం' పథకం లబ్ధిదారులైన గిరిజన మహిళలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ పిల్లలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయని తెలిపారు. పాఠశాలల్లో మంచి విద్యా వాతావరణం నెలకొల్పడంతో పాటు పరిశుభ్రమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని వివరించారు. అదే విధంగా తమకు స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల పట్టణాలకు వెళ్లి చిరు వ్యాపారాలు చేసుకోవడం సులభమైందని, ఈ పథకం మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతోందని గిరిజన మహిళలు తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది విజ్ఞప్తితో వారికీ తల్లికి వందనం అమలు చేస్తున్నామని సీఎంకు మంత్రి లోకేష్ వివరించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గిరిజన మహిళలతో కలిసి ఆత్మీయంగా సెల్ఫీ దిగారు.



# సింగరేణి ప్రయోజనాలే ముఖ్యం

- బొగ్గు గనిలో క్షేత్రస్థాయి పరిశీలన
- మణుగూరు ఓపెన్ కాస్ట్ గనిని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**మణుగూరు, జూలై 24 (వార్తాప్రభ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ఓపెన్ కాస్ట్ మైనింగ్ ప్రాంతాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గని పనితీరు, బొగ్గు ఉత్పత్తి, నాణ్యత తదితర కీలక అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. 1976లో ప్రారంభమైన ఈ మణుగూరు గని విశేషాలను, ఇక్కడ వెలికితీస్తున్న బొగ్గు నాణ్యత, గని కాల పరిమితికి సంబంధించిన పూర్తి వివరాలను ఉప ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గనిలోకి వెళ్లి బొగ్గును స్వయంగా చేతిలోకి తీసుకుని దాని నాణ్యతను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. రాబోయే రోజుల్లో కొత్త బొగ్గు గనుల కేటాయింపులకు సంబంధించి జరిగే వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొని కొత్త బ్లాకులను సొంతం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో సంస్థ వ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు సంతోషంగా సంబరాలు జరుపుకున్నామని ఉపముఖ్యమంత్రికి చెప్పారు. అదేవిధంగా, సంస్థ భవిష్యత్తు అవసరాలు, ఉత్పత్తి లక్ష్యాల దృష్ట్యా పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ ను కూడా సింగరేణికే కేటాయించేలా ప్రభుత్వం చొరవ చూపాలని అధికారులు ఉప ముఖ్యమంత్రికి కోరారు. సింగరేణి ప్రయోజనాల కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పలమనేరు క్యాంపు నుంచి పార్వతీపురానికి కుంకీ ఏనుగుల తరలింపు

- మార్గమధ్యంలో మంగళగిరి వద్ద స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- కుంకీలకు స్వయంగా ఆహారం అందించిన ఉప ముఖ్యమంత్రివర్యులు
- జెండా ఊపి గుచ్చిమి క్యాంపుకు సాగనంపిన పవన్ కళ్యాణ్

**మంగళగిరి, జూలై 24 (వార్తాప్రభ) :** పార్వతీపురం మన్యం జిల్లాలో మానవ-ఏనుగు సంఘర్షణల నివారణ చర్యలను బలోపేతం చేసే దిశగా పలమనేరు ముసలమడుగు ఏనుగుల శిబిరం నుంచి గుచ్చిమి ఏనుగుల శిబిరానికి తరలిస్తున్న శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంపు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. గజరాజులకు మార్గమధ్యంలో పూలు చల్లి స్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రివర్యులు, వాటికి స్వయంగా ఆహారం అందజేశారు. అనంతరం గుచ్చిమి శిబిరానికి బయలుదేరిన కుంకీల రెండో అంచె ప్రయాణాన్ని జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ప్రయాణంలో కుంకీల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై అటవీ శాఖ అధికారులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. గుచ్చిమి క్యాంపునకు చేరిన అనంతరం నిపుణుల పర్యవేక్షణలో అక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటుపడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం



చేశారు. జయంత్, అభిమన్యుల సేవలు పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో మానవ-ఏనుగు ఘర్షణల నియంత్రణకు ఎంతో ఉపయోగపడనున్నాయని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. ప్రజల భద్రత, రైతుల పంటల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యాలను కూటమి ప్రభుత్వం శాస్త్రీయ, మానవీయ విధానాలతో చేపడుతున్న చర్యల్లో భాగంగా కుంకీలను తరలిస్తున్నామని అన్నారు.

**- ఒడిశా వైపు నుంచి ఏనుగులు ..** ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి ఏనుగుల గుంపులు తరచూ పార్వతీపురం మన్యం జిల్లాలోకి ప్రవేశిస్తూ పంటలు, ఆస్తులకు నష్టం కలిగిస్తున్న నేపథ్యంలో, మానవ-ఏనుగు ఘర్షణల నివారణకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా ఈ కుంకీ ఏనుగులను గుచ్చిమి శిబిరానికి తరలిస్తున్నారు. మానవ-ఏనుగు ఘర్షణల నివారణ చర్యల్లో భాగంగా కుంకీ ఏనుగులైన జయంత్, అభిమన్యులను వినియోగిస్తారు. గతంలో పలమనేరు, చిత్తూరు ప్రాంతాల్లో నిర్వహించిన పలు కీలక ఆపరేషన్లలో ఈ రెండు కుంకీ ఏనుగులు కీలక పాత్ర పోషించాయి. అడవి ఏనుగుల గుంపులను సురక్షితంగా అటవీ ప్రాంతాలకు మళ్లించడంలో ఎంతో చురుకుగా వ్యవహరించాయి.


**వేలం ప్రకటన**

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

E. P. No. 98 / 2025

in

O.S.No.83 / 2024

Between :

కేతేపల్లి యశస్వి ----D. Hr

మరియు

రాజులపాటి వీరబాబు ----J. Dr

పై నెంబరు వారెంటు బాకీవసూలు నిమిత్తం యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారియెదుట ది.14.08.2026న ఉదయం గం. 10.30ని. ల నుండి వేలం వేయబడును. కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్థిని పాడు కొనదలచిన వారు వేలం పాటలో పాల్గొని పాడుకొనవలసినదిగా ఇందు మూలముగా తెలియజేయటమైనది.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, పెడన సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా పెడన మండలం , పెడన లోగల J. Dr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో కలిగి యుండి పైనెంబరు దావాబాకీకి హామీగా జప్తు కాబడి యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద వేలం కావలసిన స్థిరాస్తి వివరము. R.S.No. 566 / 1,డోర్ నెం. 1/126-11కు సమీపమున గల డోర్ నెం. 1/126-1-11లో గల చ. గ. 149ల నందు గల RCC రూఫ్ గల గ్రౌండ్ ఫ్లోర్ నకు హద్దులు : **తూర్పు :** ఎగ్జిక్యూటెంటు స్థలం (రాజులపాటి రెడ్డమ్మ) , **దక్షిణం :** పడమట కృష్ణారావు వగైరాల కాంపౌండు గోడ , **పడమర :** బూరగడ్డ శోభాదేవి గారి ఇల్లు, స్థలం , **ఉత్తరం :** 9 అడుగుల వెడల్పు గల దారి .

D.Hr కిమ్మత్తు: రూ.12,00,000/-
అమీనా కిమ్మత్తు :రూ . 40,00,000/-
మార్కెట్ విలువ :రూ.30,09,800/-
NOTE:- E.C. దాఖలా అన్యాక్రాంతములు ఏమియున్నూ లేవు.

**(శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారం)**

**M.P.N. సతీష్**
D. Hr తరుపున న్యాయవాది
మచిలీపట్నం, ది. 24.07.2026



**మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్ట్ లో**

E A No. 834 / 2025

In

O.S No. 20 / 2014

Between :

రామిశెట్టి లక్ష్మణరావు : పిటిషనర్ / 4వ ప్రతివాది

మరియు

మెహర్ అసోసియేట్స్ వగైరా : రెస్పాండెంట్స్

To

మెహర్ అసోసియేట్స్
Rep.by పగడాల శంకర్ మెహర్ బాబా
S/o.నాగభూషణం
R/o. D.No. 30-7-15
దుర్గా అగ్రహారం, విజయవాడ, N.T.R జిల్లా.

మొదటి రెస్పాండెంట్ పై కేసు నందు పిటీషనర్ డిక్రీ ప్రకారం మీ వాటా డబ్బులు కోర్టులో డిపాజిటల్ చేస్తూ డిక్రీపూర్తి పరిష్కారం రికార్డు చేయుట కొరకు కోర్టు నందు పై పిటీషన్ దాఖలు చేసి యున్నాడు. సదరు పిటీషన్ మీ హాజరు కొరకు 11-8-2026న వాయిదా (ఉదయం 10 : 30 గంటలకు) అయి యున్నది. సదరు వాయిదా రోజు మీరు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకువున్న అభ్యంతరములు తెలుపుకొనవలసి యున్నది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ పరిష్కారం చేయబడుతుంది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా తేదీ : 11-8-2026

ఇట్లు
బొంతు శ్రీనివాసరెడ్డి,
న్యాయవాది, నందిగామ.
సెల్ : 9848068895


# నియోజకవర్గ అభివృద్ధికి రూ.350 కోట్లు - మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు,జూలై 24 (వార్తాప్రభ) :** నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి 350 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ప్రతి గ్రామంలోనూ రెండున్నర కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా అభివృద్ధినిధులు మంజూరు చేయించి అభివృద్ధి పరుస్తున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు ప్రార్ధసారథి అన్నారు శుక్రవారం నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం మంత్రి క్యాంప్ కార్యాలయంలో టిడిపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన వర్చువలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం జెండా ఎగ రాలి అన్నారు. నూజివీడు పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధితోపాటు మరింత అభివృద్ధి చేసేందుకు మరో ఆరు కోట్లు నిధులు మంజూరుకు చర్యలు చేపడుతున్నానన్నారు. ప్రతిపక్షం నిస్సిగ్గుగా అవాస్తవాలు ప్రచారం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పై సచివాలయాల నుంచి సమగ్ర సమాచారం తీసుకురావడం జరిగిందన్నారు దీనిని ప్రధాన కూడళ్లలో ప్రచారం నిర్వహించేలా ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలలోనే నెరవేర్చిందన్నారు రాబోయే మూడేళ్లలో మరింత అభివృద్ధిని సాధిస్తామన్నారు దీనిని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లి నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నూజివీడు మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, నూజివీడు ముసునూరు ఆగిరిపల్లి టిడిపి అధ్యక్షులు యనమదల శ్రీనివాసు , గద్దె రఘు, నక్కనబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు .

# అట్టహాసంగా సిపిస్సి 17 వ వార్షికోత్సవం వేడుకలు



**విజయవాడ, జూలై 24 (వార్తాప్రభ) :** విజయవాడ హోటల్ ఐ వి ప్యాలెస్ నందు సిపిస్సి 17వ వార్షికోత్సవ దినోత్సవం 17వ సిపిస్సి దివాస్ వేడుకలు సిపిస్సి స్టేట్ హెడ్ రవి కుమారి ఏపూరి మరియు ఉద్యోగ బృందం ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పిఏసిఎస్ ఆర్సెస్ బాబు అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై, సిపిస్సి కు అభినందనలు తెలిపారు. మరియు 21వ శతాబ్దంలో దేశంలో మరియు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చోటు చేసుకున్న సాంకేతిక అభివృద్ధిని మరియు ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ లో వచ్చిన విప్లవాత్మక మార్పులను గురించి ఆయన ప్రసంగించారు. దానితో పాటుగా డ్రోన్స్ వాడకం గురించి అత్యధిక సాంకేతికతను గురించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇఫ్కో రాష్ట్ర హెడ్ రాజు, పిఏసిఎస్ డిప్యూటీ రిజిస్ట్రార్ కిరణ్ కుమార్, హెల్త్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఎం శ్రీనివాస రావు , విజయవాడ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తనయుడు హైకోర్టు న్యాయవాది బోండా రవితేజ , సింఫనీ కూలర్స్ సి ఎస్ సి ఛానల్ నేషనల్ హెడ్ జే రాజ్ కిషోర్ మరియు సిపిస్సి భాగస్వామ్య కంపెనీల జాతీయ మరియు రాష్ట్రస్థాయి ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా హాజరై వారి యొక్క అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి దాదాపుగా 400 మంది సిపిస్సి వి.ఎల్.ఈ. లు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కృతజ్ఞత సభకు తరలి రండి

- 11 వేల మంది జీవితాలలో వెలుగులు నింపిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుదాం
- ఓపీఎస్ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి. శ్రీనాథ్ పిలుపు



**విజయవాడ, జూలై 24 (వార్తాప్రభ) :** మంగళగిరి ఆత్మకూరులోని సి.కె. కన్వెన్షన్‌లో ఈ నెల 26న నిర్వహించనున్న ఓపీఎస్ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని ఓపీఎస్ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి. శ్రీనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడ ఏపీ ఎన్‌జీఓ హోమ్‌లో ఓపీఎస్ సాధన కమిటీ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, 01-09-2004 కు ముందు నోటిఫై చేయబడిన పోస్టులకు అనంతరం నియమితులైన ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓ పి ఎస్) వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం.53 చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం.57 ఆధారంగా రాష్ట్రంలో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని గత కొంతకాలంగా ఉద్యోగులు, సంఘాల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులకు సానుకూల స్పందన లభించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు జి.ఓ. ఎం.ఎస్. నెం.53 జారీ చేసి దాదాపు 11 వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఏపీపీఎస్సీ ద్వారా నియమితులైన ఉద్యోగులు, పోలీసు సిబ్బందికి ఓల్డ్ పెన్షన్ ప్రయోజనం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల వేలాది ఉద్యోగుల కుటుంబాలకు సామాజిక భద్రత, ఆర్థిక భరోసా లభించిందని ఓపీఎస్ సాధన కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి. శ్రీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి, ఏపీ ఎన్ జి జి ఓ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, డి వి రమణ లకు సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులకు 11 వేల మంది లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ నెల 26వ తేదీ (ఆదివారం) సి.కె. కన్వెన్షన్, ఆత్మకూరు, మంగళగిరిలో నిర్వహించనున్న కృతజ్ఞత సభకు ఓపీఎస్ లబ్ధిదారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పి. శ్రీనాథ్ కోరారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపే వేదికగా నిలుస్తుందని, ఉద్యోగుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో ఓపీఎస్ సాధన కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్లు పి. శివప్రసాద్, వి. రఘురాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ బాబా దేవాలయంలో 28, 29 తేదీల్లో గురుపౌర్ణమి వేడుకలు





**విజయవాడ,జూలై 24 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ లో ఉన్న శ్రీ విజయ దుర్గా సమేత శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వార్ల ఆలయంలో ఈ నెల 28, 29 తేదీల్లో (మంగళవారం, బుధవారం) అత్యంత వైభవోపేతంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి జి వి ఎస్ పద్మావతి, ట్రస్టీలు మేనేజింగ్ ట్రస్టీ నిమ్మగడ్డ చలపతిరావు, ఎం దుర్గాంజనేయులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆరుగంటలకు శ్రీ అభయ ఆంజనేయస్వామి వారికి అభిషేకము మరియు కదళిఫలములతో (అరటిపండ్లు) విశేష అర్చన జరుగుతుంది. గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం శ్రీ విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, ఉదయం 7 గంటలకు మహాన్యాస పారాయణ, సూర్య నమస్కారములు,8 గంటల నుండి శ్రీ విజయ దుర్గ సమేత మల్లికార్జున స్వామి వారి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి 108 కలశాభిషేకం, శ్రీ దక్షిణామూర్తి స్వామి వారికి, శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారికి అభిషేకములు మరియు శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారికి 108 కేజీల పుష్పాభిషేకము ఉదయం 10.30 గంటలకు శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతము, సాయంత్రం 5.30 గంటలకు పల్లకీ ఊరేగింపు సేవ, గ్రామోత్సవం జరుగుతాయని చైర్ పర్సన్ పద్మావతి తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ సన్నిధి లో అన్న సమారాధన జరుగుతుందన్నారు. యాగ్నిక బ్రహ్మ శ్రీకరంమురళీ శర్మ, ఆలయ అర్చకులు ఇటికాల నాగ పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో పూజాభిషేక కార్యక్రమాలు జరగనున్నాయని ఈ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని చైర్ పర్సన్ పద్మావతి విజ్ఞప్తి చేశారు.

## కన్నవారికి సొంత ఊరుకు చదువుకున్న పాఠశాలకు గుర్తింపు తేవాలి

● మారెమ్మ దేవాలయ చైర్మన్ టి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పుట్రేల గ్రామపంచాయతీ కోటిపల్లి పాఠశాలలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు పిలుపుమేరకు మెగా పేరెంట్స్ మీటింగ్ (నాలుగు ) కార్యక్రమం ఘనంగా జరిగింది. పుట్రెల మారెమ్మ తల్లి దేవాలయ చైర్మన్ డి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యారంగాన్ని యువ ముఖ్యమంత్రివర్యులు నారా లోకేష్ బాబు పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులు చదువులోనే మాత్రం కాకుండా క్లాసులో సత్ప్రవర్తన ఇతరులతో స్నేహంగా ఉండటం కంబైన్డ్ స్టడీ చేయటం, తక్కువ మార్కులు వచ్చే సబ్జెక్టుల నందు ఇంప్రూవ్ అయ్యేందుకు ఎక్కువగా హోంవర్క్ చేయటం తెలియని విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం క్రింది తరగతి నుండి అలవాటు చేసుకోవాలన్నారు. పుట్రేల గ్రామ టిడిపి అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఏకాగ్రతతో క్రమశిక్షణతో చదువుకొని కన్నవారికి ఉన్న ఊరుకు చదువుకునే పాఠశాలకు మంచి పేరు తేవాలని తాను కోరుకుంటున్నాను అని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.


## తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమన్వయానికి మెగా పీటీఎం-4.0



**హనుమాన్ జంక్షన్, జూలై 24 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రామన్నగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు జి. నాగమణి ఆధ్వర్యంలో మెగా పీటీఎం-4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మెగా పీటీఎం విద్యార్థుల విద్యాభివృద్ధికి, తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడే కీలక కార్యక్రమమని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు 'నో బ్యాగ్ డే' వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆర్ వీరాంజనేయులు, దాసు, ప్రసాద్, బాలకృష్ణ,వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, మహిళా పోలీస్ అనితా దేవి, ఎల్ ఎల్ ఎఫ్ ఆర్ పి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామ్మోహన్ గ్రంథాలయం లో ఘనంగా పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య జయంతి

**విజయవాడ,జూలై 24 (వార్తాప్రభ) :** రామ్మోహన్ గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 136 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పుష్పాలతో నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అయ్యంకి మురళీ కృష్ణ (అయ్యంకి వెంకట రమణయ్య మనమడు) విచ్చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ అయ్యంకి సేవలను విచ్చేసిన విద్యార్థులకు, సభ్యులకు వివరించారు. అలాగే విద్యార్థులు గ్రంథాలయాల వైపు ఎలా వెళ్ళాలి ఎలా గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని వివరించారు. కార్యదర్శి వేమూలపల్లి కేశవరావు మాట్లాడుతూ రామ్మోహన్ గ్రంథాలయ చరిత్ర గురించి వివరించారు. ముఖ్య అతిథి అయ్యంకి మురళీకృష్ణ మాట్లాడుతూ రామ్మోహన్ గ్రంథాలయం చేస్తున్న సేవలను గురించి అభినందించారు. అలాగే ఆయన తాత ని స్మరించుకున్నారు. గ్రంథాలయ ఉపాధ్యక్షులు దమ్మాల రామచంద్రరావు గారు వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ



కార్యక్రమంలో గ్రంథాలయ కోశాధికారి కోట కృష్ణ భగవాన్ , గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు పావులూరి చిదంబరేశవరావు , శ్రీమతి జాజి పద్మజ , గ్రంథాలయ సభ్యులు సాంబశివరావు, నాగ భూషణం , పాఠకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వైసీపీ జెండా కప్పి జోహార్లు తెలిపిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సీనియర్ వైసీపీ పార్టీ నాయకులు చింతల భాస్కర రెడ్డి పార్థివ దేహానికి తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి తదితరులు వైసీపీ జెండా కప్పి పూలదండలు వేసి నివాళులర్పించారు. దివంగత భాస్కర రెడ్డి నాడు వైయస్ రాజశేఖర రెడ్డి అభిమాని అని వైసిపి పార్టీ ఆవిర్భావం నుండి ఆయన చురుకుగా తన పాత్ర పోషించారని చెప్పారు. జూలై 8వ తేదీన నరసాపురం గ్రామంలో జరిగిన వైఎస్ఆర్ జయంతి కార్యక్రమంలో భాస్కర రెడ్డి ఉత్సాహంగా ఉల్లాసంగా అనర్గళంగా వైయస్ కుటుంబం గురించి వైసీపీ పార్టీ గురించి రాబోయే కాలంలో గెలుపే లక్ష్యంగా గ్రామపంచాయతీ స్థాయి నుండి మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకునేందుకు సమిష్టిగా పని చేయాలని ఆయన చెప్పడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఆయన లేని లోటు వేరొకరు భర్తీ చేసేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాట్రాయి మండలం రాఘవరెడ్డి, విస్సన్నపేట మండలం దామోదర రెడ్డి, శిరసాని ప్రకాష్ తానంకి రాంబాబు, ఏ లాలయ్య, జయకర్ దస్తగిరి, నటరాజ్, ఏ హరి తదితరులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు నరసాపురం వైసిపి సీనియర్ నాయకులు చింతల ప్రసాద రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి దిక్సూచి వలె ఉండే వారని ఏ కార్యక్రమానికైనా మామిద్దరం కలిసి వెళ్లే వాళ్ళమని ఆయన లేకపోవడం తాను నమ్మలేకపోతున్నాను అన్నారు.

## యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించాలి : పిఠాపురం యాదవ వెల్ఫేర్ అసోసియేషన్

**పిఠాపురం,జూలై 24 (వార్తాప్రభ) :** పిఠాపురం పట్టణంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని,పిఠాపురం యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ ( పివైడబ్ల్యూఏ) సభ్యులు శుక్రవారం పాడా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఠాపురం యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ పిఠాపురం పట్టణంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో నివసిస్తున్నప్పటికీ, సామాజిక, సాంస్కృతిక, విద్యా, సేవా కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన కమ్యూనిటీ హాల్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పట్టణంలో అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు. జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో నిర్వహించిన "వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్" కార్యక్రమంలో భాగంగా ఈ వినతిని సమర్పించారు. పాడా పీడీకి వినతిపత్రాన్ని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గింజాల రామకృష్ణ,



ఉపాధ్యక్షుడు మఠం లోవరాజు,కార్యదర్శి కుండల నాగ సురేష్ కుమార్, మఠం బాబురావు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. అధికారులు వినతిపత్రాన్ని స్వీకరించి సంబంధిత స్థాయిలో పరిశీలిస్తామని తెలిపినట్లు అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

## పెడనలో కొనసాగుతున్న దస్తావేజు లేఖరుల సమ్మె

### -నిలిచిన రిజిస్ట్రేషన్లు



**పెడన,జూలై 24 (వార్తాప్రభ) :** గత ఐదు రోజులుగా పెడనలో జరుగుతున్న దస్తావేజు లేఖకుల సమ్మె కొనసాగుతుంది. వీరు చేపట్టిన ఆందోళన తీవ్ర రూపం దాల్చింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం. 396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వారు నిరవధిక పెన్-డౌన్ సమ్మెను కొనసాగిస్తున్నారు. ఈ జీవో అమలులోకి వస్తే రిజిస్ట్రేషన్ సేవలు ప్రైవేటీకరణకు గురై దస్తావేజు లేఖకులు అటెండెంట్లు వారిపై ఆధారపడిన వేలాది మంది కుటుంబాల జీవనోపాధి పూర్తిగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు పెడన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట వారు చేపట్టిన నిరసన దీక్షలు సమ్మె ఉధృతంగా సాగుతున్నాయి. ఈ సమ్మె




కారణంగా పెడన సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్ని రకాల రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీనివల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో పాటు ప్రభుత్వానికి భారీ స్థాయిలో ఆదాయ నష్టం వాటిల్లుతోంది. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించి జీవోను వెనక్కి తీసుకునే వరకు ఆందోళనను విరమించేది లేదని, భవిష్యత్‌లో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని దస్తావేజు లేఖకులు స్పష్టం చేశారు.

## ఉన్నత పాఠశాలలో నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగు విజయవంతం..



**కైకలూరు,జూలై 24 (వార్తాప్రభ) :** చింతపాడు ఉన్నత పాఠశాల నందు శుక్రవారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయ ఆత్మీయ సమావేశం మెగా పి.టి.ఎం 4.వా.. అనేది చాలా చక్కగా జరిగింది. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామ అధికారులు, గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరి యొక్క హాజరుతో సమావేశం ఆద్యంతం చాలా చక్కగా దిగ్విజయంగా జరిగింది.. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, వారి పిల్లలు ఈ పాఠశాలలో సంతృప్తిగా చదువుతున్న విషయాన్ని వారు సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, సర్పంచ్ మరియు ఉన్నత విద్యావంతులు పాల్గొని వారి యొక్క సందేశాలను, సంతృప్తిని పాఠశాల గురించి ప్రశంసించడం జరిగింది. ముందుగా ప్రధానోపాధ్యా యురాలు భలే భాగ్యలక్ష్మి పాఠశాల యొక్క స్టేటస్ పదో తరగతి యొక్క ఫలితాలు,కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల భవ



నాల గురించి, పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి మాట్లాడటం జరిగింది. ప్రత్యేకంగా ఈరోజు మెగా పిటిఎం సందర్భం గా ప్రత్యేక మధ్యాహ్న భోజనం మెనూతో మరియు చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో తల్లిదండ్రులు, పెద్దలు, గ్రామస్తులు అందరు కూడా విద్యార్థులతో పాటు భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పెద్దలు ఎంకే, గోపాలకృష్ణ, నాగరాజు, సర్పంచ్ విష్ణు, వీర్రాజు, గ్రామ పెద్దలు మరియు అధికారులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు నాగేశ్వరరావు , రామాంజనేయులు తదితరులు తల్లిదండ్రులకు వారి పిల్లలపట్ల వ్యవహరించవలసిన చదివించడం పై అవగాహన కల్పించారు. వారి పిల్లలు ఏ విధంగా చదివితే ఇంటి దగ్గర ఏ విధంగా వాళ్ల గురించి శ్రద్ధ వహిస్తే పిల్లలు అభివృద్ధి చెందారనే విషయం గురించి మాట్లాడడం జరిగింది . మొ త్తం మీద ఈ సమావేశం దిగ్విజయంగా విజయవంతం అయిందనీ ఉపాధ్యాయ నాయకులు రామాంజనేయులు "వార్తా ప్రభ" కు తెలిపారు.

## మద్యం మత్తులో డ్రైవింగ్.. 32 మందికి రూ.3.20 లక్షల జరిమానా

**హనుమాన్ జంక్షన్,జూలై 24 (వార్తాప్రభ) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సత్యం సురేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక వాహన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 32 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని నూజివీడు న్యాయస్థానంలో మెజిస్ట్రేట్ ఎం.ఏ. తంబి కుమార్ ఎదుట హాజరుపరచగా, నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. దీంతో మెజిస్ట్రేట్ ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు. మె-




త్తం రూ.3,20,000 (మూడు లక్షల ఇరవై వేల రూపాయలు) జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యం సురేష్ మాట్లాడుతూ, రెండోసారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే సంబంధిత వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు 30 రోజుల జైలు శిక్ష, జరిమానా రెండూ విధించబడతాయని హెచ్చరించారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకుండా రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## విద్యా వికాసానికి మెగా పీటీఎం-4.0 దోహదం



**హనుమాన్ జంక్షన్, జూలై 24 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రంగన్నగూడెం ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం మెగా పీటీఎం-4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ, మెగా పీటీఎం విద్యా వ్యవస్థను బలోపేతం చేసే కార్యక్రమమని అన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సాయం, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, 'నో బ్యాగ్ డే' వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచేందుకు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అన్నే బసవరావు విరాళంగా అందించిన ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు పంపిణీ చేశారు.

## తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



**తిరువూరు ,జూలై 24 (వార్తాప్రభ) :** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ - విద్యార్థులపై ఢిల్లీ పోలీసుల అక్రమ దాడిని ఖండించిన న్యాయవాదులుసుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన అక్రమ దాడిని నిరసిస్తూ, ఖండిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్దన్ రావు, ప్రధాన కార్యదర్శి గోగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థుల పట్ల పోలీసుల వైఖరిని తీవ్రంగాతప్పుపట్టారు. సీనియర్ న్యాయవాదులు రేగళ్ల మోహన్ రెడ్డి, చింతల వెంకటరెడ్డి, మర్సకట్ల కుమార్, వాకధాని లక్ష్మీనారాయణ, అత్తునూరి శ్రీనివాసరావు, మాకరాజు రామ్మోహన్ రాజు, మేకల నాగేంద్రప్రసాద్, అంకిరెడ్డి అంజన రెడ్డి, నాగుబండి రామకృష్ణ, పల్లెపాటి శ్రీనివాసరావు, కొత్తపల్లి ఆనంద స్వరూప్, కోట జమలయ్య, చింతా బత్తిన రాజేంద్ర బాబు, షేక్ గౌస్, ఎస్కే సుభాని, నల్లపాటి సుబ్బారాయుడు, రావూరి నాగరాజు, కనపర్తి రాంబాబు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, చిలక హేమంత్, కారుమంచి సునీల్, భుఖ్య రామారావు, మన్నే వెంకటేశ్వరరావు, బండ్రపల్లి నవీన్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి వితరణ



**విస్సన్నపేట,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమంద గ్రామంలో మెగా పేరెంట్స్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో భాగంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కొర్లమంద కే రాజా విద్యార్థిని విద్యార్థులకు కాపీరాత పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. మొక్కై వంగనిది మానుగా పెరిగిన తర్వాత వంగదని పాఠశాల విద్యలోనే దస్తూరి మరియు క్రమశిక్షణ విద్య పైన ఇష్టం పెంచుకోవడం వలన అత్యున్నత స్థాయికి ఎదగవచ్చు అన్నారు. కొర్లమంద గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లంపల్లి వెంకటేశ్వరరావు, మోటపోతుల శ్రీనివాసరావు కందిమల్ల వెంకటేశ్వరరావు గొల్లపల్లి వెంకటేశ్వరరావు పత్తిపాటి వెంకటేశ్వరరావు చిర్రా రంగారావు, సాదు నాగేశ్వరరావు, నెక్కలపు వంశీ, గాదె రవికుమార్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యంకి వెంకట రమణయ్యకు ఘన నివాళి



**హనుమాన్ జంక్షన్, జూలై 24 (వార్తాప్రభ) :** గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 138వ జయంతి సందర్భంగా కానుమోలు శాఖ గ్రంథాలయంలో ఘనంగా నివాళులర్పించారు. రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సాంబశివ రాయల్ అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ, అయ్యంకి వెంకట రమణయ్య గ్రంథాలయ ఉద్యమానికి జీవితాంతం విశేష సేవలందించి "గ్రంథాలయ పితామహుడు"గా గుర్తింపు పొందారని తెలిపారు. ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంపై ప్రవీణులైన ఆయన పత్రికా సంపాదకుడిగా కూడా సేవలందించారని, "గ్రంథాలయ సర్వస్వము" అనే పత్రికను నిర్వహించారని చెప్పారు. నేటి విద్యార్థులు, యువత ఉపయోగించుకుంటున్న ప్రజా గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన వేసిన బాటలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు షేక్ రహీం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ప్రారంభించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న నాయకులు




**హైదరాబాద్, జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ పుణ్యక్షేత్రము కొమురవెల్లి మల్లన్న స్వామి రైల్వే స్టేషన్ 2026 జూలై 26 న ప్రారంభం కానున్నది. కావున యాదవ సోదరులు, బీసీ వర్గాల నాయకులు అందరూ ప్రారంభోత్సవానికి విచ్చేసి జయప్రదం చేయవలసినదిగా భావిస్తూ, చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ ఓపెన్ చేయడం వల్ల సామాన్య భక్తులకు భక్తులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, యాదవ సంఘం నాయకులు ముచ్చర్ల ఆంజనేయులు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక యాదవ నాయకులు దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల సత్యనారాయణ యాదవ్, ముచ్చర్ల శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పర్యటనను జయప్రదం చేయండి

**మండల అధ్యక్షులు సత్యనారాయణ నాయక్ (సంపు)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా **జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజ్యసభ ఎంపీ,బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రివర్యులు,వనమా వెంకటేశ్వరరావు సుజాతనగర్ మండలంలో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ నూతన జెండా దిమ్మెలను ఆవిష్కరించి,పార్టీలో చేరికలను స్వాగతించి, అనంతరం జరిగే సభకు హాజరవుతారాని మండల అధ్యక్షులు లావుడియా సత్యనారాయణ నాయక్ (సంపు) ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు

**పర్యటన వివరాలు:** 1) 4,30 గంటలకు సింగభూపాలెం గ్రామంలో జెండా ఆవిష్కరణ 2)5,30 గంటలకు కొత్త అంజానాపురం గ్రామంలో జెండా ఆవిష్కరణ 3,6, గంటలకు రూప్ల తండాలో జెండా ఆవిష్కరణ మరియు సభ నిర్వహించబడుతుందని తెలిపారు

## దిగవల్లి జడ్పీహెచ్ఎస్ ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు ప్రదానం



**నూజివీడు:జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దిగవల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2026వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం నగదు బహుమతులు ప్రదానం చేశారు. పదవ తరగతిలో 504 మార్కులతో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని పులపాక అక్షయకు వేమూరి సత్యనారాయణ రూ.5,000 నగదు పారితోషికాన్ని అందించారు.అలాగే ద్వితీయ బహుమతి సాధించిన పులపాక సూర్యనారాయణకు గుణదల సుభాకర్ రూ.3,000 నగదు పురస్కారం అందించగా, తృతీయ బహుమతి సాధించిన హేమలతకు దిగవల్లి రాంబాబు రూ.1,500 నగదు సత్కారాన్ని అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకొచ్చి నగదు బహుమతులు అందించడం అభినందనీయమని స్థానిక నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దిగవల్లి ఏఎంసీ (నూవీజ) చైర్మన్ యలమంచిలి నాగేంద్ర ప్రసాద్ మరియు జడ్పీహెచ్ఎస్ పాఠశాల చైర్‌పర్సన్ పులపాక రవిబాబు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రవాణా సేవల్లో మరో నూతన అధ్యాయం: "ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" మొబైల్ యాప్



**నూజివీడు :జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో రవాణా సేవలలో నూతన విప్లవానికి నాంది పలుకుతూ, లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు మరియు ఇతర రవాణా సంస్థలను ఒకే డిజిటల్ లాజిస్టిక్స్ వేదికపైకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం "ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" మొబైల్ యాప్‌ను ప్రవేశపెడుతోందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి. లక్ష్మీ ప్రవీణ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మారీటైమ్ బోర్డ్, యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్ఫేస్ ప్లాట్‌ఫామ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ యాప్‌ను రూపొందిస్తున్నారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ ప్రవీణ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా అమలవుతున్న జాతీయ లాజిస్టిక్స్ విధానానికి అనుగుణంగా రవాణా రంగంలో పారదర్శకత, వేగం మరియు సౌలభ్యాన్ని పెంపొందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. వాహనదారులు, వినియోగదారులు నేరుగా అనుసంధానం కావడం వల్ల మధ్యవర్తులకు రూపాయి కమిషన్ ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నారు.డబ్బు, సమయం ఆదా అవుతుందని, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, తక్కువ పేపర్ వర్క్ ద్వారా వేగవంతమైన సేవలు లభిస్తాయన్నారు. సరుకు రవాణాకు సమయానికి వాహనాలు దొరక్క ఇబ్బంది పడే పరిస్థితి ఉండదని, ప్రైవేట్ యాప్‌ల తరహాలోనే క్షణాల్లో సరుకు రవాణా వాహనాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రభుత్వ ఆధారిత డిజిటల్ లాజిస్టిక్స్ వ్యవస్థలో వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా రవాణాదారులకు నూతన వ్యాపార అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

**రవాణాదారులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి** రాష్ట్రంలోని అన్ని జిల్లాల లారీ యజమానులు, ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లు మరియు రవాణాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, "ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్" యాప్‌లో తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారి విజ్ఞప్తి చేశారు.

# క్యాథ్ లాబ్ ఎమ్మెల్యే మానస పుత్రిక!!

● ప్రజా ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ● గుండె రోగులకు వరం క్యాథ్ లాబ్ ● త్వరలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభం ● ట్రయల్ రన్ విజయవంతంగా కొనసాగుతున్నది ● మేయర్ మహంకాళి స్వామి






**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 24 (వార్తాప్రభ):**ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుందని, ఇది ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మానస పుత్రిక అని రామగుండం మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. శుక్రవారం క్యాథ్ లాబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యాధునిక చికిత్సను స్థానికంగానే పొందే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రజా పాలనలో ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందన్నారు. అత్యాధునిక పరికరాలతో సిద్ధమైన ఈ క్యాథ్ లాబ్‌ను అతి త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలులో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని నిరంతరం పర్యవేక్షించారని, ప్రజల ప్రాణాలను కాపాడే సేవా కేంద్రంగా ఇది నిలుస్తుందని అన్నారు. గుండె సంబంధిత అత్యవసర చికిత్సలు వేగంగా అందుబాటులోకి రావడంతో ఎన్నో విలువైన ప్రాణాలు రక్షించబడతాయని, రామగుండం ప్రాంత ప్రజలకు ఇది ఒక వరంగా మారనుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వైద్య రంగంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ట్రయల్ రన్ విజయవంతంగా కొనసాగుతున్నది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మేయర్ తో పాటు డిప్యూటీ మేయర్, సింగరేణి ఆర్జీవన్ ఎస్ఓ టు జి ఎం, రేనే ఆసుపత్రి ప్రతినిధి వెంకటేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయంలో వేపచెట్టు నరికివేత!!

● గోదావరిఖనిలో హిందువుల ఆగ్రహం ● అభివృద్ధి పేరుతో సెంటిమెంట్ గాయం ● పోచమ్మ ఆలయ ఘటనపై బీజేపీ ఫైర్ ● హిందువుల మనోభావాలు దెబ్బతీశారు ● కోమల్ల మహేష్ తీవ్ర హెచ్చరిక



**పెద్దపల్లి జులై 24 (వార్తాప్రభ):**గోదావరిఖనిలోని గ్రామదేవత పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న వేపచెట్టును నరికివేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. అభివృద్ధి పనుల పేరుతో ఆలయ పవిత్రతకు ప్రతీకగా భావించే వేపచెట్టును తొలగించడం హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్ మండిపడ్డారు. గ్రామదేవత ఆలయాల పట్ల గౌరవం చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని, అలాంటిది సెంటిమెంట్లను గాయపరిచే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదన్నారు. అభివృద్ధి పేరుతో ఆధ్యాత్మిక విశ్వాసాలను అవమానించడం బాధాకరమని, ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నవారు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రామగుండంలో వరుసగా ఇలాంటి వివాదాస్పద చర్యలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలు, ఆలయాల పవిత్రతను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల విశ్వాసాలను గౌరవించకుండా వ్యవహరించిన వారికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ నిరసనలో బీజేపీ నాయకులు శివాజీ, సంజీవ్, సంధ్యారాణి, కృష్ణ, భూమయ్య, పోచం, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులపై కలెక్టర్ ఫోకస్!!

● జీజీహెచ్ ఆకస్మిక తనిఖీ ● ప్రజలకు చేరువలో ప్రభుత్వ వైద్యం ● ప్రత్యేక వైద్య సేవలపై ప్రచారం పెంచాలి ● ప్రైవేట్ ఖర్చులకు చెక్ పెట్టాలి ● ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోండి ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి జూలై 24 (వార్తాప్రభ):**రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో అందుబాటులో ఉన్న ప్రత్యేక వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన వివిధ ప్రత్యేక విభాగాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యుల అందుబాటు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలకు సరైన అవగాహన లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అధిక ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకే ప్రతి ప్రత్యేక వైద్య సేవపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రిలోని న్యూరో సర్జరీ, ఫిజియోథెరపీ, 2డీ ఎకో, అడిక్షన్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ (ఏటీఎఫ్), పీడియాట్రిక్ సర్జరీ, యూరాలజీ, న్యూరో ఫిజిషియన్ విభాగాలను పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. న్యూరో సర్జన్ ప్రతి బుధ, శుక్రవారాలు, యూరాలజీ నిపుణులు మంగళ, గురువారాలు సేవలు అందిస్తుండగా, 2డీ ఎకో పరీక్షలు సోమవారం నుంచి శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రమాదాలు, పక్షవాతం బాధితులకు ఫిజియోథెరపీ, పిల్లలకు ప్రత్యేక శస్త్రచికిత్సలు, వ్యసన విముక్తి చికిత్సలు, నరాలు, మూత్ర సంబంధిత వ్యాధులకు నాణ్యమైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, వైద్యుల విధుల రోజులు, చికిత్సల వివరాలను స్పష్టంగా ప్రదర్శించడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వాసం పెంచుకుని నాణ్యమైన ఉచిత వైద్య సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ డా. హిమబిందు సింగ్, సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా. కృపాబాయి, డా. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సేవలతో కేటీఆర్ జన్మదినం!!

● 9 సేవా కార్యక్రమాలతో బర్త్‌డే వేడుకలు ● అన్నదానం నుంచి మొక్కల పంపిణీ వరకు ● వృద్ధులకు వస్త్రాలు.. రోగులకు ఆర్థిక సాయం ● ప్రజల గుండెల్లో కేటీఆర్..సేవే కేటీఆర్ సందేశం ● మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్






**పెద్దపల్లి జూలై 24 (వార్తాప్రభ):**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండంలో సేవాభావానికి ప్రతీకగా నిలిచేలా తొమ్మిది రకాల సామాజిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమాజంలోని అన్ని వర్గాలను ఆదుకునేలా వినూత్న కార్యక్రమాలను చేపట్టారు. ఆకలితో ఉన్న వారికి అన్నం, ఆపన్నులకు అండ, ప్రకృతికి పచ్చదనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. తబితా ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆశ్రమవాసులతో ఆత్మీయంగా గడిపారు. ఈశ్వర కృపా ఆశ్రమంలోని వృద్ధులకు వస్త్రాలు, చెద్దర్లు పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. జవహర్ నగర్‌లోని శ్రీ జయదుర్గా దేవి ఆలయం వద్ద భక్తులకు 50 మొక్కలను పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. డయాలసిస్ చికిత్స పొందుతున్న పేద రోగులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, సమాజ సేవనే తన రాజకీయ జీవితానికి పరమావధిగా తీసుకున్న నాయకుడు కేటీఆర్. ఆయన 50వ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆయన ఆలోచనా విధానానికి నిదర్శనం. కేటీఆర్ చూపిన బాటలోనే ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం. సమాజానికి ఉపయోగపడే ప్రతి మంచి పనిలో బీఆర్ఎస్ కార్యకర్తలు ముందుంటారు. కేటీఆర్‌కు ఆయురారోగ్యాలు, మరెన్నో విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం, పెద్దలను గౌరవించడం, ప్రకృతిని కాపాడడం వంటి విలువలను ఈ కార్యక్రమాలు మరోసారి గుర్తు చేశాయి. వివిధ సేవా కార్యక్రమాలలో కోడి రామకృష్ణ, దొమ్మేటి వాసు, శ్రావణ్, చింటూ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. సేవే అసలైన జన్మదిన వేడుక అనే సందేశాన్ని చాటుతూ ఈ కార్యక్రమాలు ప్రజల హృదయాలను హత్తుకున్నాయి.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## మేడ్చల్ డిసిసి ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ కు ఆహ్వానం

-డంపింగ్ యార్డుపై ఈనెల 26న స్వర్ణాంధ్రా, డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న సదస్సుకు ఆహ్వానించిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కోశాధికారి పి.శివబాబు.

-కాంగ్రెస్ జవహర్ నగర్, చంద్రపురికాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కలువడం జరిగింది.



**జవహర్ నగర్, జూలై 24:(వార్తా ప్రభ)**రాంకీ చెత్తడంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఈనెల 26, ఆదివారం రోజున జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య భద్రత, జీవించే హక్కుకై జరుగుతున్న అవగాహన సదస్సుకు డిసిసి మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ ను కమిటీ చైర్మన్ షేక్ షావలి, కోశాధికారి పి.శివబాబు ఆహ్వానించారు. కాంగ్రెస్ జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల చంద్రపురికాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ ఆధ్వర్యంలో షేక్ షావలి, శివబాబు లతోపాటు రమేష్ చారి, బూడిద వెంకటేష్ వజ్రేష్ యాదవ్ ను కలిసి ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## ఎన్యూమరేషన్ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు

**-బి.జె.పి.నాయకులు బాలు యాదవ్**



**కూకట్ పల్లి, జూలై24 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 248వ డివిజన్, వెంకటేశ్వర నగర్ -- పాపిరెడ్డి నగర్ ప్రాంతంలో ఓటర్ల ఎన్యూమరేషన్ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరోపించారు.స్థానిక బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్ పరిశీలనలో,బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వకుండా, నేరుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసినట్లు గుర్తించారు. దీనిపై బిఎల్ఓ ను ప్రశ్నించగా,ఇన్చార్జి మేడం జయలక్ష్మి పర్సంటేజీ పెరగట్లేదు మీరు ఓటర్లు రాకున్నా గాని అప్లోడ్ చేయండి టార్గెట్ పూర్తి చేయండి అని బలవంతం చేయడం జరిగింది బలవంతంతో మేము రెండు బూతులలో 200 ఆన్‌లైన్‌లోనే నమోదు చేశాం అని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు.ఈ విషయాన్ని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు పంతంగి బాలు యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే పార్టీ నాయకులతో కలిసి పాపిరెడ్డి నగర్‌కు చేరుకుని పరిశీలించారు.ఈ సందర్భంగా బిల్ కలెక్టర్ జయలక్ష్మి అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు.బూత్ నంబర్లు 607, 608, 609, 610, 611, 612, 613లో ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించగ ముఖ్యంగా బూత్ నంబర్లు 607 మరియు 609 బూతులో ఓటరుకు తెలియకుండా 150 నుంచి 200 ఓట్లు నమోదు చేసినట్లు స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు. మిగిలిన ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందించకుండా, వారి వివరాలు సేకరించకుండా ప్రక్రియ పూర్తి చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎన్నికల అధికారులు వెంటనే సమగ్ర విచారణ జరిపి, ప్రత ఓటరికి ఎన్యూమరేషన్ ప్రక్రియ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, అవకతవకలు జరిగి ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి భూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు రాజిరెడ్డి, ఓబీసీ డివిజన్ అధ్యక్షుడు మురళీకృష్ణ, బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు రవికుమార్, ఎస్సీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు బండ కుమార్,డివిజన్ కార్యదర్శులు సుధాకర్, నరేందర్,సీనియర్ నాయకులు శివశంకర్,రమేష్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఓటర్ ను కూడా విస్మరించకుండా 100% సర్వే పూర్తి చేయండి

**-ఎన్యుమరేషన్ సర్వే పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జూలై 24 (వార్తాప్రభ):**ఎస్ఐఆర్ ఓటరు ఎన్యుమరేషన్ సర్వే పురోగతిని శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పాపిరెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, నెహ్రూనగర్, గోపినగర్ ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వే వివరాలను తెలుసుకున్నారు.అతి తక్కువ శాతం ఎన్యుమరేషన్ నమోదైన బూతులను ప్రత్యేకంగా పరిశీలించిన ఆయన, సర్వే మందకొడిగా సాగడానికి గల కారణాలను బూత్ ఇంచార్జులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక్క ఓటరిని కూడా విస్మరించకుండా ప్రతి ఇంటి వివరాలు నమోదు చేసి 100 శాతం సర్వే పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ సర్వే ఆధారంగానే ఓటరు జాబితా రూపొందుతుందని,సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఓటర్లను విస్మరించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డు సభ్యులు, బూత్ ఇంచార్జులు, ఎన్యుమరేటర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కాక్రోచ్ నీడలో కాంగ్రెస్ ఏపీలో బలపడుతుందా ?

కాక్రోచ్ జనతా పార్టీ. కాక్రోచ్ జనతా పార్టీ. ఇది వాట్సప్ పార్టీ అని అంతా అంటున్నా యువతను ఎందుకో పెద్ద ఎత్తున ఆకట్టుకుంటోంది. దేశంలో అసంతృప్తి చెందిన యువతకు సీజేపీ ఒక వేదికగా మారుతోంది. దాంతో వారంతా సీజేపీ ద్వారా ఏదో మార్పు వస్తుందని ఆశపడుతున్నారు. ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. రొటీన్ పాలిటిక్స్ పట్ల విసుగెత్తిన యూత్ కూడా అక్కడే కనిపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఒక వైపు జెన్ జీ తరం ఉంది. మరో వైపు కాక్రోచ్ ఉద్యమాలు ఉన్నాయి. దేశంలో ఈ రోజున పెద్ద ఎత్తున యువత ఉంది. వారి ఓట్లే గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయన్నది కూడా నిజం. తమిళనాడులో విజయ్ గెలుపు వెనకాల యువత ఎంత ముఖ్య పాత్ర పోషించింది అన్నది కూడా ఈ సందర్భంగా గమనంలోకి తీసుకోవాలి. విద్యార్థి ఉద్యమాలతో : ఏపీలో గత పన్నెండేళ్ళుగా డస్సి పోయి డీలాపడిన కాంగ్రెస్ కి జాతీయ స్థాయిలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ఒక్కసారిగా ఊపిరిపోసేలా ఉన్నాయని అంటున్నారు. దానికి ఏపీలో రాజకీయ వాతావరణం కూడా కాంగ్రెస్ కి కలసి వచ్చేలా ఉంది. విద్యార్థి ఉద్యమాలకు ఒక రాజకీయ పార్టీగా నిలిచి చేతులు కలిపేది కాంగ్రెస్ మాత్రమే అక్కడ ఉంది. ఎన్డీయేలో మూడు పార్టీలు ఉంటే విపక్షంలో వైసీపీ ఉన్నా ఈ పరిణామాల పట్ల సైలెంట్ గానే ఉంటోంది. నీట్ పరీక్షా పత్రాల లీకేజ్ మీద వైసీపీ స్టాండ్ ఏమిటో కూడా చెప్పినది లేదని అంటున్నారు. దాంతో దేశమంతా సీజేపీ ఉద్యమాలు జోరుగా సాగుతూంటే ఏపీలో మాత్రం నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. నిజానికి ఒక విపక్షంగా వైసీపీ ఈ చాన్స్ ని అందిపుచ్చుకోవాల్సి ఉంది. కానీ ఆ పార్టీ ఆలోచనలు ఏమిటో అంతుబట్టడం లేదని అంటున్నారు. సరిగ్గా ఇదే నేపథ్యంలో కాంగ్రెస్ కి అనుకూలంగా మారుతోంది. దాంతో కాంగ్రెస్ తన జవసత్వాలను కూడగట్టుకుని రంగంలోకి దిగుతోంది. ఆ పార్టీలో మెల్లగా ఉత్తేజం కనిపిస్తోంది. విద్యార్థి సంఘాలలో ఉన్న యువ జీవం కాంగ్రెస్ కి కూడా సరికొత్త ప్రాణంగా మారుతోంది. ఈ విధంగా పరిస్థితులు తమను జనంలోకి కనెక్ట్ చేస్తాయని కాంగ్రెస్ కూడా ఊహించలేదు. కానీ ఇపుడు సమాజంలో అతి పెద్ద సెక్షన్ యూత్ ఒక సునామీలా అసంతృప్తి కెరటంగా విరుచుకుపడుతోంది. అది పాలక పక్షాల మీద తీవ్ర స్థాయిలో గర్జిస్తోంది. దాంతో కాంగ్రెస్ లాంటి పార్టీలకు ఏపీ లాంటి చోట ఇది ఒక మంచి అవకాశంగా మారుతోంది అని అంటున్నారు. ఇక దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు సీజేపీకి పూర్తి స్థాయిలో కాంగ్రెస్ మద్దతు రాహుల్ గాంధీ చేస్తున్న ప్రత్యక్ష పోరాటాలు అన్నీ కూడా ఏపీ కాంగ్రెస్ లో కొత్త ఆశలు కల్పిస్తున్నాయి. ఏపీలో చూస్తే రాజకీయ మైదానం ఖాళీగా ఉంది. పర్టిక్యులర్ గా ఈ సమయంలో సీజేపీ విషయంలో టచ్ మీ నాట్ అంటూ ప్రధాన పక్షాలు దూరంగా జరగడం కాంగ్రెస్ కి రేసులో పోటీ లేకుండా అయినట్లు ఉందని అంటున్నారు. మరి యూత్ ప్లస్ విద్యార్థి ఉద్యమాలకు కాంగ్రెస్ వెన్ను దన్నుగా ఉంటూ చేయూతను అందిస్తే మాత్రం ఏపీలో కాంగ్రెస్ కి యూత్ కళ కట్టడం ఖాయమని అంటున్నారు. అంతే కాదు జాతీయ స్థాయిలో ఎప్పటికప్పుడు మారుతున్న పరిణామాలు కూడా ఏపీలో కాంగ్రెస్ కి దశ దిశా నిర్దేశం చేస్తాయని అంటున్నారు. దాంతో గడచిన కాలం ఒక ఎత్తు వచ్చే కాలం మరో ఎత్తు అన్నట్లుగా కాంగ్రెస్ ఏపీ రాజకీయం సాగేందుకు అయితే అవకాశాలు మెరుగుపడ్డాయని అంటున్నారు.

## ఎస్.ఐ.ఆర్.ముసుగులో పశ్చిమలో భారీగా మైనారిటీల ఓట్లను తొలగించిన కూటమి ప్రభుత్వం

### రాష్ట్ర వైసీపీ మైనార్టీ కార్యదర్శి బాజీ బాబా

**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడపశ్చిమనియోజకవర్గం22 డివిజన్లోమైనారిటీ ఓటర్లను వైఎస్ఆర్సిపి సానుభూతిపరులేలక్ష్యంగా వలసదారు లముద్రవేసి అందుబాటులోలేరంటూభారీగా ఓట్లను తొలగింపు సర్ గడువు పెంచడంతో మరిన్ని ఓట్లుడిలీట్. చేసేప్రమాదం ఉందని రాష్ట్ర వైసీపీ మైనార్టీ కార్యదర్శి బాజీ బాబా ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై



మైనారిటీలు తీవ్రస్థాయిలో వ్యతిరేకత పెరుగుతుండడంతో ఇంతగా దిగజారుతున్న కూటమి ప్రభుత్వం స్థానిక 41 డివిజన్లో మస్జిద్ ఏ రజా దగ్గర మాజీ కార్పొరేటర్ షేక్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంపై మైనార్టీ ఓటర్లు కలిసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి షేక్ హయాత్ ఎస్సీఆర్ అబ్జర్వేర్ బోదల శ్రీనివాస్ ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ వైఎస్ఆర్సిపి మైనారిటీ నాయకులు రసూల్ ఖాన్ షేక్ ఖాదర్ నూరి రబ్బాని ముక్తియార్ ఖలీమా బక్షు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎస్ఐఆర్-2026 పురోగతిపై రాజకీయ పార్టీలతో సమావేశం



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 10.00 గంటల నాటికి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం 2,77,822 మంది ఓటర్లలో 2,59,718 మంది (93.48 శాతం) ఓటర్ల వివరాలు డిజిటలైజ్ చేసినట్లు కమిషనర్ తెలిపారు. డిజిటలైజ్ చేసిన వివరాల్లో 2,43,415 మంది ఓటర్లను 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేయగా, 16,303 మంది ఓటర్లను "నో మ్యాపింగ్" కింద నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 18,104 మంది ఓటర్లు అన్‌కలెక్టబుల్ (గైర్హాజరు, నివాసం మారిన వారు, మరణించిన వారు, డూప్లికేట్ తదితర కారణాలు) విభాగంలో ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఏఈఆర్వోలు కే సంజయ్ రత్నకుమార్, కె. ప్రభుదాస్, పి సత్య కుమారి, కె. లక్ష్మి, ఎస్‌డీటీ ఎస్. సురేష్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు అన్సారి (ఐఎన్‌సీ), ఎన్. వీరభద్రరావు (సీపీఐ), బి. రమణారావు (సీపీఎం), ఎన్. సాంబశివరావు (టీడీపీ), జి. సుందర్ పాల్ (వైఎస్సార్‌సీపీ) పాల్గొన్నారు.

## అసలైన బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డే

### నమ్మి భాను ప్రకాష్ యాదవ్




**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో అసలైన బి సి ద్రోహి ఎవ్వరంటే రాష్ట్ర ప్రజల చూపులన్నీ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వైపే చేస్తాయని బి సి నాయకులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ చిట్టినగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రమంతా 'తల్లికి వందనం' పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ అవుతుండటంతో, ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణను దారి మళ్లించేందుకు వైఎస్సార్సీపీ నాయకులు మరోసారి డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిన్న విజయవాడలో వైఎస్సార్సీపీ బీసీ నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆగస్టు 9న 'బీసీ గర్జన' పేరుతో కార్యక్రమం నిర్వహిస్తామని, కూటమి ప్రభుత్వం బీసీలను అణగదొక్కుతోందని చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. బీసీల అభ్యున్నతికి పార్టీ ఆవిర్భావం నుంచి కట్టుబడి పనిచేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఆదరణ పథకం ద్వారా సంప్రదాయ చేతివృత్తులపై ఆధారపడిన బీసీ కుటుంబాలకు ఆధునిక పనిముట్లు అందించి వారి ఆదాయాన్ని పెంచే ప్రయత్నం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా బీసీలు రాజకీయంగా ఎదగాలనే ఉద్దేశంతో స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లకు టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందని, అనంతరం వైఎస్సార్సీపీ ప్రభుత్వం వాటిని 24 శాతానికి తగ్గించడంతో 16800 మంది బీసీ ప్రజాప్రతినిధులు అవకాశాలు కోల్పోయారని ఆరోపించారు. జోగి రమేష్ మాట్లాడుతూ గత వైసిపి బీసీ మంత్రుల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చేస్తుందని ఆరోపిస్తున్నారు, మీరు ప్రభుత్వంలో ఉండగా మీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని మీరు చేసిన తప్పులకు చట్టం తన పని తాను చేసుకుపోతుంటే దానిని కక్ష సాధింపు అంటారా అంటూ భాను ప్రకాష్ యాదవ్ ధ్వజమెత్తారు. మీరు కల్తీ మద్యం తయారు చేసి వేలాది మంది బీసీ బిడ్డల ప్రాణాలతో పాటు వారు ఆరోగ్యాన్ని క్షీణింప చేసినప్పుడు బీసీ బిడ్డలు గుర్తు రాలేదా ,కానుమూరు నాగేశ్వరరావు కుమారుడు కానుమూరి సునీల్ మద్యం రవాణా ద్వారా 450 కోట్లు ప్రభుత్వ సొమ్ముకి గండి కొట్టింది నిజం కాదా అని భాను ప్రకాష్ యాదవ్ ప్రశ్నించారు.. అలాగే సిదిరి అప్పలరాజు కుమారుడుయాక్సిడెంట్ చేసి ఒక బిసి వ్యక్తి మరణానికి కారణం అయితే తన కుమారుడిని రక్షించే ప్రయత్నంలో అదే వయసున్న మరో బీసీ బిడ్డని ఇరికించే ప్రయత్నమే కాకుండా బాధ్యత కుటుంబానికి అండగా ఉండాల్సింది పోయి మృతుడి భార్యని తన ఇంటి పనికి రమ్మనడం వాస్తవం కాదా! అని దుయ్యబట్టారు. తప్పుడు పత్రాలు సృష్టించి వేరొకరు ఆస్తిని కాజేయాలని చూసిన తమ్మినేని సీతారాంది తప్పు కాదా, మీ యొక్క స్వయంకృత అపరాధాలకి ప్రభుత్వం చట్టం ద్వారా తన పని తను చేసుకు పోతుంటే బీసీలను అనగ దుక్కుతున్నారని అనడం సభవా! ఇది మీరు బీసీలను రెచ్చగొట్టే ప్రయత్నం కాదంటారా! చివరిగా "బీసీ గర్జన నిర్వహించే ముందు, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో బీసీలకు చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని భాను ప్రకాష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## మొబైల్ కోర్టులో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానా

**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ నగరంలో పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన చర్యలు కొనసాగిస్తోంది. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం సర్కిల్–2 కార్యాలయంలో సంచార న్యాయస్థానం (మొబైల్ కోర్టు) నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, రహదారులపై చెత్తాచెదారం వేయడం, రోడ్లపై పశువులు మరియు పెంపుడు కుక్కలను విచ్చలవిడిగా వదిలేయడం, కాలువల్లో వ్యర్థాలు వేయడం ద్వారా మురుగునీటి పారుదలకు ఆటంకం కలిగించడం, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిని గుర్తించారు. ఈ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 13 కేసులు నమోదు చేసి నిందితులను మొబైల్ కోర్టులో జడ్జి టి.ఎ.ఎస్.ఎస్.ఆర్.ఎ. రిషిక్ ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన జడ్జి నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించగా, మొత్తం రూ.3,590 జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. రహదారులు, కాలువలు, బహిరంగ



ప్రదేశాల్లో చెత్త వేయకుండా, నిబంధనలను పాటించి నగర పరిశుభ్రతకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భవిష్యత్తులో కూడా మొబైల్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్స్ సలీం మహమ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల వల్ల కలిగే వ్యాధులను నిర్మూలిద్దాం



**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులను సమర్థవంతంగా నివారించేందుకు ప్రతి ఇంటిలో ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పెజ్జోనిపేట్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ సూర్యకుమార్ మాట్లాడుతూ నగరంలో దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ శాస్త్రీయ పద్ధతుల్లో విస్తృత చర్యలు చేపడుతోందన్నారు. ప్రధాన కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా నిరంతర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాక్టర్ ఆధారిత ప్రత్యేక యంత్రాలు, బోట్ల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్కలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్నామని చెప్పారు. సిబ్బంది చేరుకోలేని ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసి దోమల లార్వా పెరగకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా నగరంలోని వివిధ



ప్రాంతాల్లో నిరంతరం ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ నిర్వహించడంతో పాటు, దోమల లార్వాను ఆహారంగా తీసుకునే గాంబూసియా చేపలను నీటి వనరుల్లో విడిచిపెట్టి జీవసంబంధిత పద్ధతులను కూడా అమలు చేస్తున్నా మని వివరించారు. నగరపాలక సంస్థ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో వారానికి ఒకరోజు, ముఖ్యంగా ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించి, ఇంటి లోపల, బయట, డాబాపై మరియు పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. వాడుకలో లేని బకెట్లు, మగ్గులు, తొట్లు, డ్రమ్ములు, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, టైర్లు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు, నీటి నిల్వ ఉండే ఇతర పాత్రలను ప్రతి శుక్రవారం తప్పనిసరిగా పరిశీలించి వాటిలోని నీటిని పూర్తిగా పారబోయాలని సూచించారు. కేవలం ఐదు నుంచి ఏడు రోజుల పాటు నిల్వ ఉన్న నీటిలోనే దోమల లార్వా వేగంగా అభివృద్ధి చెందుతుందని, అందువల్ల వారానికి ఒకసారి నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తూ, వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా దోమల వ్యాప్తిని శాశ్వతంగా నియంత్రించవచ్చని వివరించారు. పరిశుభ్రమైన పరిసరాలు, ప్రజల అప్రమత్తత, నగరపాలక సంస్థ చర్యలు కలిసివస్తేనే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను పూర్తిగా నియంత్రించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ సాంబశివరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మలేరియా విభాగం సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఠాగూర్ గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య 136వ జయంతి

### కార్యక్రమానికి హాజరైన అయ్యంకి మనవడు మురళీకృష్ణ, మల్లెతీగ కలిమిశ్రీ

### 'మనిషి కోసం' పుస్తకాన్ని ఆవిష్కరించి, స్వయంగా స్వీట్లు పంచిన అయ్యంకి మురళీకృష్ణ

**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 'పౌర గ్రంథాలయాలే జ్ఞాన దేవాలయాలు' అనే నినాదంతో ఊరూరా గ్రంథాలయ చైతన్యోద్యమం నడిపిన గ్రంథాలయోద్యమ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అని విశ్రాంత ఆచార్యులు, వెంకట రమణయ్య మనవడు అయ్యంకి మురళీకృష్ణ అన్నారు. అయ్యంకి వెంకటరమణయ్య 136వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం విజయవాడ బందరురోడ్డులో గల ఠాగూర్ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మురళీకృష్ణ, నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ అతిథులుగా హాజరయ్యారు. ముందుగా వెంకట రమణయ్య చిత్రపటానికి, శిలాఫలకానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కలిమిశ్రీ మాట్లాడుతూ– నిరక్షరాస్యత, అజ్ఞానం, మూఢ నమ్మకాలు, ఛాందస భావాల నివారణకు గ్రంథాలయాల స్థాపనే పరిష్కారమార్గమని ఎంచి గ్రంథాలయాల వ్యాప్తికి అయ్యంకి వెంకటరమణయ్య నడుం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పడాల నీలా రమేష్ గౌతమ్ రాసిన 'మనిషి కోసం' వ్యాస, కవితా సంపుటిని అయ్యంకి మురళీకృష్ణ–కలిమిశ్రీ ఆవిష్కరించారు. గ్రంథాలయాధికారిణి రమాదేవి



మాట్లాడుతూ– ఆ మహనీయుడు ఏర్పాటు చేసిన గ్రంథాలయాలు నేడు యువతరానికి పఠన కేంద్రాలుగానే కాక ఉద్యోగ ప్రసాదిత కేంద్రాలుగా కూడా ఉపయోగపడుతున్నాయన్నారు. మరో ప్రభుత్వ కార్యక్రమంలో వుండి రాలేకపోయిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఫోను ద్వారా పంపిన నివాళి సందేశాన్ని రమాదేవి చదివి వినిపించారు. కార్యక్రమానికి హాజరైన విద్యార్థులందరికీ అయ్యంకి మురళీకృష్ణ స్వయంగా స్వీట్లు పంచారు. పుస్తక రచయిత పడాల నీలా రమేష్ గౌతమ్ ని గ్రంథాలయం పక్షాన అతిథులు సత్కరించారు. కార్యక్రమంలో రచయిత, ప్రొఫెసర్ షేక్ సలీమ్ బాబు, సీనియర్ జర్నలిస్టు చొప్పా రాఘవేంద్రశేఖర్, సీనియర్ ఫొటో జర్నలిస్టు వై. డి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 25న (నేడు) ఐ ఎం ఏ లో సీ.ఎం.ఇ కార్యక్రమం

**గుంటూరు టౌన్ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో వైద్యులకు జీర్ణాశయ సంబంధ వ్యాధుల చికిత్సలు, మధుమేహం అంశాలపై నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సీఎంఇ) నిర్వహిస్తున్నట్టు ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ టి .సేవ కుమార్ ,డాక్టర్ బి. సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25వ తేదీ శనివారం సాయంత్రం జి ఎం ఏ బిల్డింగ్ లో నిర్వహించే ఈ కార్యక్రమంలో జీర్ణాశయ ఆరోగ్యంలో బయో మార్కర్స్, మధుమేహం చికిత్సలో సెమాగ్లుటైడ్ అనే అంశాలపై హైదరాబాద్ ఎ ఐ జి హాస్పిటల్స్ ఫిజీషియన్ డాక్టర్ దాసరి అనూష ,గుంటూరుకు చెందిన ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కె .లావణ్య ప్రసంగిస్తారన్నారు. గుంటూరు నగర వైద్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు





**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పారిశుద్ధ్య కార్మి కుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ గోపాల నాయక్ ఆధ్వర్యంలో ఏపీఐఐసీ కాలనీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో "సఫాయి అప్నావో – బీమారి భగావో –2026" కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిల పరీక్షలు, వైద్యుల సంప్రదింపులు, అవసరమైన మందుల పంపిణీతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. నగర పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు విజయవాడ నగరపాలక సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆరోగ్యవంతమైన పారిశుద్ధ్య కార్మికుల ద్వారానే ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, ప్రజారోగ్యం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, యు పి హెచ్ సి డాక్టర్లు పాల్గొన్నారు.

## వేము వందనం కి బెస్ట్ డ్రామా ఆర్టిస్టు 2026 పురస్కారం




**హైదరాబాద్ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హిమాయత్ నగర్,అలైడ్ ఆర్టిస్టు ఆడిటోరియం, శ్రీముఖి కాంప్లెక్స్ లో ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ ఇంటర్ నేషనల్ బుక్ ఆఫ్ డైమండ్ రికార్డ్స్ పేరున కీ శే భారతీయ రాజా, శ్రీమతి ఎస్ జానకి, భాగ్య రాజా లకు గుర్తుగా సంగీత మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ వారు రచయిత, నటుడు దర్శకులు డాక్టర్ వేము వందనం కు బెస్ట్ డ్రామా ఆర్టిస్టు..2026 పురస్కారం ఘన సన్మానం తో అందజేశారు. ఈ పురస్కార సభలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రచయిత నటుడు దర్శకులు డాక్టర్ ఆలూరి విల్సన్,అధ్యక్షురాలు సింగర్ డాక్టర్ ఇందిర, ముఖ్య అతిథి సీనియర్ సూపరింటెండెంట్ , సివిల్ కోర్టు శ్రీ మతి పి వి పి అంజనీ కుమారి,సినీ నటుడు శ్రీ మాణిక్, దరువు అంజయ్య , పి గోవింద రాజు తదితరులు పాల్గొన్నారు. నాలుగున్నర దశాబ్దాల నాటక రంగం అనుభవంతో దాదాపు వందకు పైగా నాటిక/నాటికలో నటించి, ముప్పై నాటికలు రచించి, దర్శకత్వం వహించిన తనను గుర్తించి ఈ పురస్కారం అందించినందుక ఫౌండేషన్ సభ్యులకు అందరికీ వందనం కృతజ్ఞతలు తెలిపారు. దీనితో అందుకున్న పురస్కారాలు 117చేరాయన్నారు.

## మేమే పిల్లలం -తెల్లని మల్లెలం

వెన్నెలమ్మ జల్లులము
ఉన్న ఊరు వెలుగులము
వెన్నముద్ద మనసులము
సన్నజాజి తావులము
చెట్టుకున్న ఫలములము
మట్టిలో ఖనిజాలము
మెట్టు మెట్టు ఎదుగుతాము
గట్టు వోలె నిలబడుతాము
మొక్కలాంటి బాలలము
చుక్కల్లా సొగసులము
చక్కని మార్గంలోన
మిక్కిలి వెలుగు ప్రమిదలము
అల్లరికి వారసులము
ఎల్లరికి కడు ఇష్టులము
ఎల్లలము దేశానికి
పల్లెలము జగతి ప్రగతికి



-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# జిఎన్ ఆర్ ఎంసి హైస్కూల్ లో ఘనంగా మెగా పేరెంట్ టీచర్ మీట్ 4.0

## ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్- టీచర్ మీట్ 4.0 కు విశేష స్పందన







**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రామ రాజ్య నగర్ లోని జీ ఎన్ ఆర్ ఎం సీ ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ సమావేశాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యమైన తల్లితండ్రులను అభినందించారు , గత ఏడాది పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను సత్కరించారు...ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సోమశేఖర్ నాయక్,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మానవత ఆర్గనైజేషన్ హానరరీ ప్రెసిడెంట్ వేమూరి బాబురావు, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ గెలాక్సీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నారిండి కిషోర్, రోటరీ క్లబ్ ప్రోగ్రాం ఇన్చార్జ్ దేసు ధర్మేంద్ర బాబు, యస్ ఎం సి స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఏం పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎం ఈ ఓ సోమశేఖర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు వీ వీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పేరెంట్స్ ను భాగస్వాములు చేస్తూ కూటమి ప్రభుత్వం మెగా పేరెంట్ టీచర్ మీట్ ను నిర్వహించడం హర్షణీయమన్నారు..జిఎన్ ఆర్ ఎంసి హైస్కూల్లో మౌలిక వసతులు , విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని ప్రతి యేటా విద్యార్థుల శాతం కూడా పెరుగుతుందన్నారు..ఎమ్మెల్యే సుజనా చౌదరి "సుజనా ఫౌండేషన్" "సీడ్స్ ఇంపాక్ట్ ఫౌండేషన్" ల ద్వారా పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే సుజనా చౌదరి రూ 48 లక్షల తో ఐ .ఓ .టీ లాబ్ , మరియు లైబ్రరీ ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి డిజిటల్ విద్యను జి ఎన్ ఆర్ ఎంసి హైస్కూల్ విద్యార్థులకు అందిస్తున్నారన్నారు.మెగా పేరెంట్ టీచర్ మీట్ 4.0 ను విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు..

# గాంధీజీ హైస్కూల్ లో ఘనంగా మెగా పీ టీ ఎం 4.0





**విజయవాడ పశ్చిమ జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వన్ టౌన్ గాంధీజీ హైస్కూల్ లో మెగా పేరెంట్ – టీచర్ మీట్ ( పీ టీ ఎం)4.0 ను శుక్రవారం ఘనంగా నిర్వహిఒచారు..ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ సోమశేఖర్ నాయక్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఉపాద్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎం ఈ ఓ సోమశేఖర్ నాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా పీ టీ ఎం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి , ఉపాధ్యాయుల మరియు తల్లితండ్రుల మధ్య సమన్వయం పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు..ఎమ్మెల్యే సుజనా చౌదరి పశ్చిమలో విద్య, వైద్య రంగాల బలోపేతంగా లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.. సుజనా ఫౌండేషన్ ద్వారా త్వరలో గాంధీజీ హైస్కూల్ లో (ఐ ఓ టీ) లాబ్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు..ప్రధానోపాధ్యాయులు కందుల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ మీట్ 4.0 కి విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించామన్నారు.. విద్యార్థుల ప్రగతి , హాజరు మరియు విద్యా ప్రమాణాలపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులందరం చర్చించామని తెలిపారు గాంధీజీ హైస్కూల్లో ప్రతి యేటా విద్యార్థుల ఉత్తీర్ణతతో పాటు వారి సంఖ్య కూడా పెరుగుతుందన్నారు.. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గాంధీజీ హైస్కూల్ విద్యార్థులు పోటీ పడుతున్నారని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కందుల మల్లికార్జున రెడ్డి తెలిపారు.విద్యా కమిటీ చైర్మన్ బేగం,పాఠశాల పూర్వ విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొని మెగా పేరెంట్ టీచర్ మీట్ ను విజయవంతం చేశారు.

# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర .



**మచిలీపట్నం జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచడానికి పక్కా ప్రణాళికతో పనిచేస్తున్నట్టు రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారుమచిలీపట్నం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు నూకాలమ్మ దేవాలయం ఏరియాలో 16 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులకు మంత్రి రవీంద్ర శుక్రవారం శంకుస్థాపన చేశారు. అయిదవ డివిజన్ ఇంచార్జి నరకాన్ని రత్నాకర్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పంచవర్పాల కాశీనాథ్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితర కూటమి నాయకులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి మంచినీటితోపాటు ప్రతి ఇంటికి సిమెంటు రోడ్ల కనెక్టవిటి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడమే తన కర్తవ్యమన్నారు

# విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ



**ఇబ్రహీంపట్నం, జులై 24(వార్తా ప్రభ ప్రతినిధి) :**కాచవరం (దొనబండ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్) లో చదువుతున్న 50 మంది పేద విద్యార్థులకు శుక్రవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ దండుబోయిన రాజేంద్రప్రసాద్ నోట్ బుక్స్, స్టేషనరీ, గిఫ్ట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో క్వారీ కార్మికుల పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతియేటా పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుమనకొండ లో ప్రత్యేక పూజలు



**సంగం జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగంలోని తిరుమన కొండపై ఉన్న శ్రీ రాజరాజేశ్వరీ దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి జ్ఞానపీఠంలో ఆషాఢ ఏకాదశి సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాజ రాజేశ్వరానంద స్వామి ప్రత్యేక పూజలు హోమాలు ఘనంగా నిర్వహించారు.శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారికి విశేష రుద్రాభిషేకం అమ్మవారికి శ్రీచక్ర నివావరణ పూజ నిర్వహించారు.అలాగే నవగ్రహ పూజ నాగదేవతల పూజ నవగ్రహ హోమం లలితా సహస్రనామ యజ్ఞం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

# మున్సిపాలిటీలో మినీ జేసీబీ ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, జులై 24(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో మినీ జేసీబీని మైలవరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. మున్సిపాలిటీలో మురుగునీటి కాల్వల్లో పేరుకుపోయే పూడిక, చెత్త కారణంగా వర్షాకాలంలో నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మినీ జేసీబీ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ఇప్పటి వరకు ఇరుకైన కాల్వల్లో పూడికతీత పనులు చేపట్టడం కష్టసాధ్యంగా ఉండేదని, ఇప్పుడు మినీ జేసీబీ ద్వారా వేగంగా, సమర్థవంతంగా కాల్వలను శుభ్రం చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్ 4.0..

## . పైడిమర్ల. కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా, తెలుగు యువత ఉపాధ్యక్షులు..



**రెడ్డిగూడెం జులై 24(వార్తాప్రభ ప్రతినిధి )**రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హైస్కూలు నందు శుక్రవారం 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 4.0' ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా, తెలుగు యువత ఉపాధ్యక్షులు . పైడిమర్ల. కిరణ్ కుమార్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యూరు. రమేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు ఉయ్యూరు. రామ్మోహన్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలు విద్యారంగంలో పరివర్తనకు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు.సీఎం చంద్రబాబు, నారా లోకేష్ కార్యదక్షతతో విద్యాసంస్థల్లో వినూత్న మార్పులు తీసుకువచ్చారని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల అభ్యసన తీరు, హాజరు, మెరుగైన ఫలితాల సాధనపై చర్చించారు.

# మెగా పీటీయం విజయవంతం



**సంగం జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలంలో అన్నీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాలల్లో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తహసీల్దారు సారంగపాణి ఎంపీడీఓ షాలెట్ డిప్యూటీ డీఈఓ జానకిరామ్ ఎంఈఓ మల్లయ్య ఎంపీపీ కంటాబత్తిన పద్మావతమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.అనంతరం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. పిల్లలు పాఠశాల నుండి ఇంటికి చేరిన వెంటనే వారిపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు విద్యా కమిటీ చైర్మన్ లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో

## 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్




**ఇబ్రహీంపట్నం, జులై 24(వార్తా ప్రభ ప్రతినిధి):** గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే 1972 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని ఎన్టీఆర్ జిల్లా ఈగల్ ఎస్పీ స్వరూప రాణి ప్రజలకు సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపల్లి పల్లెబాటలో శుక్రవారం నిర్వహించిన ఈగల్--రచ్చబండ కార్యక్రమంలో ఆమె ప్రజలతో ముఖాముఖి నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆపరేషన్ చైతన్యం, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, జాయింట్ ట్రైన్ ఆపరేషన్, ఈగల్ కార్యక్రమాల గురించి వివరించారు. డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలు, ఎన్డీపీఎస్ చట్టం కింద ఎదురయ్యే శిక్షలు, కుటుంబం, సమాజంపై వాటి ప్రభావం గురించి వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని కోరుతూ "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఎంఈవో పుష్పలత, ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీంద్ర, మహిళా ఎస్సై భవాని తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట కమిటీల ప్రమాణ స్వీకారం

## హాజరుకానున్న వైశ్య నాయకులు కోన, ఉప్పల, అంబికా కృష్ణ తదితరులు ముఖ్య అతిథిగా శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట జులై 24 (వార్తప్రభ)**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట కమిటీ, జిల్లా మహిళా కమిటీల ప్రమాణస్వీకారం జగ్గయ్యపేటలోని కొత్త కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కమిటీ ప్రతినిధులు వీరవల్లి పద్మావతి శ్రీనివాసరావు, పేరూరి నరసింహారావు లు తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య హాజరవుతారని, ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణలు హాజరవుతారని తెలిపారు. ఆత్మీయ అతిథులుగా మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం బద్రీనారాయణ, తుమ్మేపల్లి నరేంద్ర రావు రావు , శ్రీరాం రామకృష్ణ, శ్రీరాం చినబాబు, శ్రీరాం సాయి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజాలు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట నియోజకవర్గ ఆర్యవైశ్య సోదర, సోదరీమణులంతా హాజరు కావాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా గౌరవ సలహాదారు, జగ్గయ్యపేట పట్టణ ప్రెసిడెంట్ వీరవల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు, జగ్గయ్యపేట పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు వీరవల్లి పద్మావతి, రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ వైస్ చైర్మన్ పేరూరు వెంకటలక్ష్మి నరసింహారావు, జిల్లా ట్రెజరర్ పెనుగొండ రామకృష్ణ, జగ్గయ్యపేట పట్టణ వైస్ ప్రెసిడెంట్ స్వామి కృష్ణ, పట్టణ ట్రెజరర్ కర్లపాటి కొండ, గౌరవ సలహాదారు మారం శ్రీనివాసరావు, సెక్రటరీ రాయపూడి రమేష్,ఎన్టీఆర్ జిల్లా మహిళా సెక్రటరీ గెల్లా సుభాషిని, పట్టణ సెక్రటరీ రాయపూడి నాగలక్ష్మి, ట్రెజరర్ వీరవల్లి ప్రమీల, కాకరపర్తి జ్యోతి, మరియు రాచర్ల పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పొలం మధ్యలో కక్ష్యపూరితంగా ట్రాన్సఫారమ్ ఏర్పాటు

## కంచర్ల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలి..ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పి నేతలు డిమాండ్



**మర్రిపాడు జూలై 24 ( వార్తాప్రభ)** నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం కోనసముద్రం గ్రామంలో ఎస్సీ మాదిగ కులానికి చెందిన నాగిపోగు రమేష్ కు చెందిన పొలంలో అక్రమంగా ట్రాన్స్ ఫార్మర్లు బిగించిన కంచర్ల శ్రీనివాస్ మరియు కరెంట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం స్థానిక ఎమ్మార్వో అనిల్ కుమార్ యాదవ్ ను ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పి నేతలు కలసి వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా ఇన్చార్జీ పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ కంచర్ల శ్రీనివాస్ అనే వ్యక్తి గ్రామంలో ఎస్సీల పై అతను వ్యవహరిస్తున్న విధానం చూస్తుంటే చాలా దారుణంగా ఉందని గత సంవత్సరం ఆగష్టు నెలలో కంచర్ల శ్రీనివాస్ మరి కొంతమంది కలిసి ఎస్సీ కాలనీకి చెందిన నాగిపోగు నాగార్జునపై దాడి చేశారని స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయ్యాయని అప్పటి నుండి మనసులో పెట్టుకుని కక్ష్యపూరింత ఈ కుటుంబ సభ్యులు ఎక్కడ పొలం సాగుచేస్తున్న ఆ భూమిని చేయనీయకుండా ఇలాంటి ఇబ్బందులకు గురిచేయ్యటం చూస్తుంటే కేవలం మాదిగల మనే ఉద్దేశంతో ఈ లాంటి ఘటనలకు పాల్పడుతున్నాడని మాదిగలపై దాడి చేయటమే గాక వారి భూములను చేయనికుండా ఆటంకం కలిగిస్తున్న కంచర్ల శ్రీనివాస్ మరియు వారికీ సహకరిస్తున అధికారులు పై తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకొని వెళ్ళి బలమైన కార్యచరణ తీసుకొంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ మండల నాయకురాలు మోటుపల్లి ద్రాక్షయని మాదిగ కన్నెమరకల తిరుపతి మాదిగ గంగపట్ల వెంగళరావు మాదిగ గంగపట్ల రవీంద్ర మాదిగ బొర్రా దానమ్మ బొర్రా అజీర్ నాగిపోగు శివ మాదిగలు గ్రామస్తులు తదితరులు పోల్గొన్నారు.

# చేజర్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే



**చేజర్ల జూలై 24 (వార్తాప్రభ)** మండల కేంద్రములో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఒకే వేదికపై కలిసి విద్యార్థుల భవిష్యత్తు మరియు వారి లక్ష్యాలపై చర్చించారు.టిడిపి మండల అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ చేజర్ల మండల మాజీ ఎంపీపీ రావి పెంచల రెడ్డి ప్రస్తుతం చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి చేజర్ల సొసైటీ చైర్మన్ బూదళ్ళ వీరరాఘవ రెడ్డి టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సోమవరపు హజరత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటినుంచే విద్యార్థులు ఉన్నత విలువలు నేర్చుకొని బాగా చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని సలహాలు ఇచ్చారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మధ్య అనుసంధానంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం 4.0 అనే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు మౌలిక సదుపాయాలు మెరుగుదల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగిందన్నారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహించాలని వారు సూచించారు.అలాగే ఈ కార్యక్రమాలు చేజర్ల ఎస్సీ కాలనీలో మరియు చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోలిటెక్నిక్ విద్యార్థికి లాప్టాప్ బహుకరణ.




**గుడివాడ, జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక రాజేంద్రనగర్ జీ వీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో గుడివాడ రోటరీ సమావేశం జరిగింది. సందర్భాన్ని పురస్కరించుకుని పాలిటెక్నిక్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి తేజకు 60వేల రూపాయలు విలువ కలిగిన ల్యాప్ టాప్ బహుకరించారు. విద్యార్థి భవిష్యత్తుకు ఇది ఒక బలమైన పునాది అని దాత యలమంచిలి రెడ్డయ్య చౌదరి పేర్కొన్నారు. రోటరీ కౌన్సిలర్ జి బాబు శ్రీకర్, అధ్యక్షులు గుళ్లపల్లి కిరణ్ బాబు, కార్యదర్శి గందు నరేష్, కోశాధికారి కొల్లి శ్రీనివాస్, పూర్వాధ్యక్షులు టిఎన్ రాజశేఖర్, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, రుద్రరాజు శ్రీనివాసరాజు సనిశెట్టి వెంకట చిన సుబ్బారావు సాగిరాజు ఉదయభాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**విద్యార్థుల నడవడిక పై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి**
**ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఆధునిక వసతులే విద్యాశాఖ మంత్రి లోకేష్ లక్ష్యం**
**ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**
**కొండపల్లి జడ్పీ బాలుర హైస్కూల్లో ఘనంగా పీటీఎం మీట్ 4.౦**







**ఇబ్రహీంపట్నం, జులై 24 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక వసతులే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. కొండపల్లి జడ్పీ బాలుర హైస్కూల్ లో మెగా పేరెంట్స్ – – టీచర్స్ మీట్ 4.౦ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వసంతకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. రూ.50.78 లక్షల అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. రూ.38.78 లక్షలతో రెండు తరగతి గదులు, ఆర్ట్ రూమ్, సైన్స్ ల్యాబ్, దాతల సహకారంతో రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు.సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నట్లు చెప్పారు. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు ఎల్ఈఏపీ యాప్ తప్పనిసరిగా డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. 2027 వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ప్రభుత్వం విద్యారంగంలో సమగ్ర సంస్కరణలు అమలు చేస్తుందని వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమన్నారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పల్లెబాట, ఈగల్, రచ్చబండ కార్యక్రమాలతో ముఖాముఖి నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఆధునిక వసతులే లక్ష్యం

# కేటీఆర్ జన్మదినం వేళ 'గిఫ్ట్ ఏ స్మైల్' సేవా కార్యక్రమం

**వివేకానంద నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, ప్లేట్లు, ఆటవస్తువుల పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**



**కూకట్ పల్లి, జులై 25(వార్తాప్రభ):**ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'గిఫ్ట్ ఏ స్మైల్' సేవా కార్యక్రమంలో భాగంగా బాలానగర్ మండలంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బాగ్ అమీర్లో విద్యార్థులకు అవసరమైన విద్యా, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, భోజన ప్లేట్లు, వివిధ రకాల ఆటవస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదినాన్ని ప్రతి సంవత్సరం ఆర్భాటాలకు దూరంగా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం బీఆర్ఎస్ ప్రత్యేకత అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి, వారి మానసిక వికాసానికి, సృజనాత్మకత పెంపొందించేందుకు అవసరమైన వస్తువులను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులకు అందజేసిన సామగ్రిలో స్కూల్ బ్యాగులు, భోజన ప్లేట్లు, క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు, స్కిప్పింగ్ తాడులు, స్నేక్ అండ్ లాడర్స్, చైనీస్ చెక్కర్స్, పజిల్ గేమ్స్, రింగ్ బాల్స్, లూడో గేమ్స్ తదితర క్రీడా సామగ్రి ఉన్నాయి. ఈ ఆటలు పిల్లల్లో మేధో వికాసాన్ని పెంపొందించడంతో పాటు, ఏకాగ్రత, జట్టుగా పనిచేసే నైపుణ్యం, మానసిక ప్రశాంతతను పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యతో పాటు ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించిన మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టుముకుల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, తీగల కృష్ణారావు, విజయలక్ష్మి, సంజీవరావు, జగదీష్ గౌడ్, యాదయ్య, సతీష్, రవీందర్ రావు, మురళి, కిరణ్, బాబు, అనిల్, ప్రవీణ్, నవీన్, మల్లేష్, సంతోష్, శ్రీరామ్, శ్రీనివాస్, నరహరి, సంపత్, హరీష్, నరేష్, శ్రీధర్ రావు, అఖిల్, జైకుమార్, శివ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల చిరునవ్వులే తమకు నిజమైన బహుమతి అని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# "ఎస్ఐఆర్"పై అప్రమత్తంగా ఉండాలి!!

**● ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండాలి ● ఓటర్లకు అవగాహన కల్పించండి ● బిఎల్ఓలకు ప్రజలు సహకరించాలి ● విప్ విజయరమణ రావు**



**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 24 (వార్తాప్రభ):**రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కౌన్సిలర్లు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు పూర్తి సహకారం అందించి, తమ పేరు, చిరునామా, కుటుంబ వివరాలు తదితర సమాచారాన్ని సరిచూసుకుని అవసరమైన వివరాలను సమర్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ముందస్తుగా ఓటరు జాబితాను పరిశీలించే అలవాటు ప్రతి కార్యకర్తకు ఉండాలని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని పొందలేని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల జాబితాల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు గతంలో పలు రాష్ట్రాల్లో జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, తెలంగాణలో అలాంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలకు అవకాశం ఇవ్వొద్దని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు , కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి వార్డులో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు.

# విద్వేష రెచ్చగొట్టే చర్యలు, విద్యార్థులపై లాఠీ చార్జీ దుర్మార్గం

**- జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ మహ్మద్ పాషామీయా.**
**-జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి టి.కాలేషా అధ్యక్షతన జరిగిన సమావేశం.**



**జవహర్ నగర్, జూలై 24:(వార్తా ప్రభ)**ఇటీవల బీ.ఆర్.కె. న్యూస్ డిబెట్ లో విజయవిహారం, జై భారత్ నేత, రమణమూర్తిపై కష్యపు రెడ్డి అనే ఆర్ఎస్ఎస్ మతోన్మాది చెప్పుతో జరిపిన దాడిని మరియు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై పోలీసు లాఠీచార్జిని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి అధ్యక్షుడు మహ్మద్ పాషామీయా తీవ్రంగా ఖండించారు. 2026, జూలై–24, కీసర సర్కిల్, జవహర్ నగరంలో జీహెచ్ఎంసీ, దేవేందర్ నగర్ లో కమిటీ సమావేశం టి.కాలేషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాషామీయా ప్రసంగిస్తూ, శాంతి యుతంగా పరీక్ష పేపర్ల లీకేజీపై ఆందోళన చేస్తున్న విద్యార్థులు, విద్యార్థినీలపై మరియు మహిళా జర్నలిస్ట్ పై అనుసరించిన అనుచిత ప్రవర్తన దుర్మార్గం, అమానుషం, అప్రజాస్వామికం అని మండిపడ్డారు. సభ్యసమాజం తలదించుకునేలా విద్వేష, రెచ్చగొట్టే, వెకిలి చేష్టల చర్యలు మరియు లాఠీచార్జి లక్షలాది మంది పిల్లల జీవితాలను వీధిన పడేసిన కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రను రాజీనామా చేయాలని విద్యార్థిలోకం ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను వెంటాడి, వేటాడి, రబ్బరు బుల్లెట్లతో కాల్పులు, టియర్ గ్యాస్ ప్రయోగించడం, రక్తం వచ్చేలా కొట్టడం లాంటి చర్యలు ఎందరో విద్యార్థి, విద్యార్థుల తల్లి దండ్రులను కంటతడి పెట్టించాయని గుర్తుచేశారు. ఇప్పటికైన విద్యామంత్రిని భర్తరఫ్ చేసి, నిరసన కార్యక్రమంలో నష్టపోయిన విద్యార్థులను అన్నివిధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయమూర్తుల చేతుల్లో ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుందని అనుకునే పరిస్థితి నుండి, ఒకరిద్దరు న్యాయ మూర్తులు చేసే అభ్యంతకరమైన వాఖ్యలు, న్యాయం కోసం కోట్లు మెట్లెక్కిన బాధిత విద్యార్థుల పిటిషన్ల తిరస్కణ ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసేలా మాట్లాడడం బాదాకరమని ఆవేదన చెందారు. సైయద్ ముబషీర్, మహ్మద్ వాహేద్, మొయినుద్దీన్, జావేద్, సైయద్, షేక్ ముర్తుజా, హైదర్, అజ్మతుల్ హైదర్, మౌలానా, ఆరీఫ్ సాబ్, మహ్మద్ ఆర్మన్, ఇమ్రాన్, సఫీ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ**



**జగ్గయ్యపేట జూలై 24(వార్తప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడం, తల్లిదండ్రులు––ఉపాధ్యాయుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని జగ్గయ్యపేట పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్‌కు జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి వారికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన పేరెంట్–టీచర్ సమావేశంలో పాల్గొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాన బాధ్యతతో ముందుకు సాగాలని అన్నారు. పిల్లల చదువుపై నిరంతరం పర్యవేక్షణతో పాటు వారి నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులు, నాణ్యమైన బోధన, సాంకేతిక విద్యను అందించేందుకు అనేక సంస్కరణలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.అదేవిధంగా మెగా పేరెంట్ టీచర్స్ గురించి, డ్రగ్స్ వద్దు బ్రో గురించి, తల్లికి వందనం గురించి మాట్లాడిన విద్యార్థులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రత్యేకంగా అభినందించారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి హాజరు, చదువు, ప్రవర్తన, ప్రతిభపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించాలని, ఉపాధ్యాయులతో తరచూ చర్చించి పిల్లల అభివృద్ధికి సహకరించాలని సూచించారు.సమావేశం అనంతరం తల్లిదండ్రుల కోసం నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ (తాడు లాగుడు) పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పోటీలను ఆసక్తిగా వీక్షించి పాల్గొన్న తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ఆత్మీయత మరింత పెరిగిందని పేర్కొన్నారు. తదనంతరం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీశ పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు, వివిధ విద్యా ప్రదర్శనలు, బుక్ స్టాల్స్ తదితర విభాగాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, పఠన సంస్కృతిని పెంపొందించే పుస్తక ప్రదర్శనలు, శాస్త్రీయ ఆలోచనలను ప్రోత్సహించే ల్యాబ్‌లు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, ఇలాంటి మెగా పేరెంట్–టీచర్ సమావేశాలు పిల్లల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ ,డి ఈ ఓ గారు, సి ఐ వెంకటేశ్వర్లు , ఎం ఆర్ ఓ సుజాత , ఎం ఈ ఓచిట్టిబాబు ,వార్డు కౌన్సిలర్ కంచేటి గీతారాణి, విద్యాకమిటీ చైర్మన్ సొంపొంగు మేరీ, కె.శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెగాపేరెంట్స్- టీచర్స్ డే కాదు ఇది ధగాడే

**ఇంగ్లీష్ విద్యా ప్రస్తావనే లేదు.**
**- జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి.**



**గన్నవరం , జులై 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి ప్రభుత్వం నిన్నా ఈరోజు అమ్మవడి విడుదల పేరుతో మెగాప్రెంట్స్ టీచర్స్ డే వేడుకలు కార్యక్రమంలో స్వయంగా పాల్గొని ప్రభుత్వం విడుదల చేసిన పత్రంలో కనీసం ఇంగ్లీష్ విద్యా ప్రస్తావన తేవక పోవటం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ధగా చేయడమేనని కూటమి ప్రభుత్వాన్నీ ప్రశ్నిస్తున్నాననీ గన్నవరం మండలం జెడ్పీటీసీ వైఎస్ఆర్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షులు అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. పేద విద్యార్థులు ఉన్నత విద్యా చదువుకోవటానికి అవకాశం లేకుండా గత రెండు సంవత్సరాల నుండి గొప్పలు చెప్పుకోవటం చూస్తుంటే అసలు విషయం ప్రజలు తెలుసుకోవాలని కోరుతున్నట్లు ఆమే అన్నారు.ప్రైవేటు విద్యా సంస్థలు ఈ రెండు సంవత్సరాలలో వారి సంఖ్య బాగా పెరుగుతున్నాయని ప్రభుత్వ లెక్కలు చెపుతున్నాయన్నారు. గత వైఎస్ఆర్ పార్టీ అధికారంలో ఉండగా ప్రైవేటు విద్యార్థులు సంఖ్య,పిజీలు తగ్గాయనీ,ఇది వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాని ఆమే అన్నారు.ఇందుకు కారణం గత రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుచరించిన విధానం గదా అని గుర్తు చేస్తున్నాను నాని ఆమె అన్నారు.ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గతంలో విద్యార్దులువద్దా ఇంగ్లీష్ ఇంగ్లీష్ అని వెటకారంగా కొండనలుకకి మందు వేస్తే ఉన్నా నాలుక పోయిందని ఇంగ్లీష్ నీ హేళన చేసిన విషయం ప్రజలు మార్చి పోలేదని గుర్తు చేస్తున్నాను అన్నారు. అంటే పేదలకు ఇంగ్లీష్ విద్యను దూరం చేయటం కదా అని అన్నారు.గత ఎన్నికల సందర్భంగా ఈ పార్టీలకు డొనేషన్ కోట్లు రూపాయలు ప్రైవేటు విద్యాసంస్థలు శ్రీ చైతన్య, నారాయణ లాంటి సంస్థలు కోట్లాది రూపాయలు ఇచ్చిన విషయం ఎన్నికల అధికారులు విడుదల చేసిన సంగతి ప్రజలు చూసారు అని ఆమే అన్నారు. ఇప్పుడు ఆ సంస్థలు పీజులు పెంచారు ప్రజలను పీడిస్తున్నా విషయం వస్తాం కదా అడుగుతున్నాను అని ఆమే అన్నారు. కూటమి ప్రభుత్వం టీడీపీ పార్టీ వైఖరే పేద విద్యార్థులు ఉన్నత విద్యా చదవటం గిట్టదు అని మరొక సారి గుర్తు చేస్తున్నారని ఆమే అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో చదివించే తల్లి తండ్రులు కూటమి ప్రభుత్వన్నీ ప్రశ్నించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆమే అన్నారు

# మెయిన్ ఎస్సీ కాలనీలో మెగా పేరెంట్స్ డే





**ఆత్మకూరు జూలై 24 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా పేరెంట్స్ 4.0 కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అబ్జర్వర్ గా సుదర్శన్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ నాయిబ్ రసూల కన్య మరకల నరసమ్మ సీనియర్ ఉపాధ్యాయులు ప్రసాదు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.మర్రిపాడు కాలనిలోని ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తో కలిసి నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిథులు పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో మాట్లాడారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు మెరుగైన బోధన అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందన్నారు. తల్లికి వందనం పథకం ఉచిత యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కార్యక్రమం వంటి పథకాలతో ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.హామీలు ఇచ్చి మరచిపోయే పాలనకు హామీలను అమలు చేసే పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు స్పష్టంగా గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు అందరు కలిసి సహపంక్తి భోజనం చేసి ఆనందంగా గడిపారు.

# చేజర్ల ప్రభుత్వ కళాశాలలో ఘనంగా మెగా పిటిఎం



**చేజర్ల జూలై 24 (వార్తాప్రభ)** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 4.0ను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మీ జ్ఞానేశ్వరి అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చదవాలని విజ్ఞప్తి చేశారు.అతిథులుగా విచ్చేసిన చేజర్ల మండల పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నిబద్ధతతో చదవాలని ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి ఇంకా లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని కోరారు.అలాగే చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని సోషల్ మీడియాను మంచికి ఉపయోగించాలని కోరారు. చేజర్ల సొసైటీ అధ్యక్షులు బూదళ్ళ వీర రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదివితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అలాగే చేజర్ల మండల మాజీ అధ్యక్షులు రావి పెంచల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు.చేజర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సభ్యులు సోమవరపు హజరత్తయ్య మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ఇచ్చే 13 వేల రూపాయలు విద్యార్థిని విద్యార్థులు చదువుకి తోడ్పడుతుందన్నారు. అనంతరం కళాశాల స్థలదాతలలో ఒకరైన చుండి చలమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులకు స్త్రీలకు లెమన్ అండ్ స్పూన్ మరియు మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు అలాగే పురుషులకు తాడు లాగడం నిర్వహించడం జరిగింది.ఈ ఆటలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగినది. చివరగా జాతీయ గీతాలపనతో కార్యక్రమం ముగిసినది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్ఐ షేక్ జిలాని ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్



**అనుమసముద్రంపేట జూలై 24 (వార్తాప్రభ ప్రతినిధి)** ఏఎస్ పేట దర్గా వద్ద శుక్రవారం భక్తులు ఎక్కువగా ఉండటంతో స్థానిక ఎస్ఐ షేక్ జిలాని ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.దర్గా పరిసరాల్లో గ్రామ వీధుల్లో రోడ్లపై పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు.భక్తులు గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు వాహనాలను నిర్ణీత పార్కింగ్ ప్రాంతాల్లో నిలిపేలా చర్యలు తీసుకుంటూ వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐ షేక్ జిలాని మాట్లాడుతూ స్థానిక ప్రజల భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు.

# నెహ్రూ చౌక్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం..!



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** ఆస్తి వివాదంతో మనస్తాపం చెందిన ఓ మహిళ గుడివాడ పట్టణంలోని నెహ్రూ చౌక్ అంబేద్కర్ విగ్రహం వద్ద పాయిజన్ టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కైకలూరు మండలం చావలిపాడు గ్రామానికి చెందిన తలారి రమాదేవి (50) శుక్రవారం ఉదయం గుడివాడకు వచ్చి అంబేద్కర్ విగ్రహం వద్ద నమస్కరించి తాను తెచ్చుకున్న పాయిజన్ టాబ్లెట్లు మింగింది. సమీపంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వెంటనే గమనించి ఆమెను గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితురాలు రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. చావలిపాడులో వంశపారంపర్యంగా వస్తున్న భూమిని తన బాబాయి మరియు అతని కుమారుడు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. ఈ విషయ-ంమై కోర్టులో సివిల్ కేసు కూడా నడుస్తోందని, సీఎంను కలవగా ఎమ్మెల్యేను కలవాలని సూచించారని, అయితే ఎమ్మెల్యే అందుబాటులో లేరని వాపోయారు. తమకు న్యాయం జరగడం లేదన్న ఆవేదన తోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఉపాధి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ ఘటనపై గుడివాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రంథాలయ పితామహుడు "అయ్యంకి" జయంతి



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని శాఖా గ్రంథాలయం చౌటపల్లి లో గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అట్లూరి నాగేంద్ర ప్రసాద్ అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనాభిరుచిని పెంపొందించడంలో, గ్రంథాలయ ఉద్యమాన్ని విస్తరించడంలో అయ్యంకి వెంకట రమణయ్య సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకుడు జి. రత్న చంద్ర, స్థానిక పెద్దలు మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ సేవలు మరింత విస్తృత పరచాలి..

**-లయన్స్ గవర్నర్ NVVS ప్రసాద్**




**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లో మరింత విస్తృతం కావాలని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్ వి ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ 2026 –2027 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినూత్న సేవలతో లైన్స్ క్లబ్బులు ప్రజలకు మరింత చేరువకావాలని పేర్కొన్నారు. నూతనంగా ముఖ్య కూడళ్ళలో దాతల సహకారంతో సిమెంట్ బెంచిలను విస్తృతంగా ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. నూతన అధ్యక్షులుగా రఘువరపు శివ సత్యనారాయణ, కార్యదర్శిగా పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, కోశాధికారిగా కాసరునేని శ్రీనివాస్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఇన్సులేషన్ అధికారిణి దామెర్ల శ్రీ శాంతి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ ఉన్నత శ్రేణి నేతలు ఏఆర్ కె చౌదరి, సుధీర్ పాల్ రెడ్డి, ప్రసాద్, దేవినేని కిషోర్ కుమార్ తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సీనియర్ నేతలు కే భవానీ ప్రసాద్ కెవిఆర్ ఉప్పలపాడు సతీష్, ఎ అప్పారావు, టీ తిరుపతిరెడ్డి ఎన్. శివశంకర్ కే. రజని, పిన్నమనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశివు లింగ నిర్ధారణ ఎంపిక చట్టవిరుద్ధం



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** గర్భస్థ శిశివు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక చట్టవిరుద్ధమని ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జిల్లా వైద్యాఆరోగ్య శాఖాధికారి డా॥ పి.ఎల్ దయాకర్ ఆదేశానుసారం పి.పి. యూనిట్ మెడికల్ ఆఫీసర్ డా॥ డి శ్వేత పర్యవేక్షణలో లింగ వివక్షతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పిల్లల సంరక్షణ భ్రూణ హత్యల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. డిఎస్పీ పాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటరులలో లింగ నిర్ధారణ చేసే వారిపై చట్ట నిబంధనల ప్రకారం జైలు శిక్ష విధిస్తారనీ పేర్కొన్నారు. సమాజంలో ఆడపిల్లలు ప్రతి 1000 మంది మగవారిలో 800 మంది మాత్రమే ఉన్నారన్నారు. ఆడపిల్లలు పట్ల అపోహాలు తొలగించి సమాజంలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.వో డా॥ కృష్ణదొర, గైనాకాలజిస్టులు డా॥ ఆర్. జయప్రద, కె. జ్ఞానరత్నం, సి.వో. వి. రామారావు, గర్భిణీ స్త్రీలు, ఓ.పి. విభాగపు రోగులు, ఎ.ఎన్.ఎమ్. లు, ఆశ, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బడులకు స్వర్ణయుగం

● గుడివాడ ఏకేటీపి స్కూల్‌లో ఘనంగా మెగా PTA 4.0.. ● స్కూల్ అభివృద్ధికి లక్ష విరాళం ప్రకటించిన చేకూరు రజని ప్రియ..





**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ బడులకు స్వర్ణయుగం లాంటిదని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని ఏకేటిపి బాలికల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్–టీచర్ మీట్ (గ్రావీ) 4.0 ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్డీవో బాలసుబ్రమణ్యం, టూ టౌన్ సీఐ హనిష్, విద్యార్థినిల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులు హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే రాము మరియు అధికార ప్రముఖులకు విద్యార్థినీలు, ఎన్సిసి విద్యార్థులు గౌరవ స్వాగతం పలికారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలను స్టేజ్ పైకి పిలిచి బహుమతులు అందించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే రాము సోదరీమణి, పాఠశాల పూర్వ విద్యార్థిని చేకూరు రజని ప్రియ పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయల ఆర్థిక విరాళం ప్రకటించారు. తరువాత ఎమ్మెల్యే రాము స్వయంగా పాఠశాల మెట్లపై కూర్చుని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో ముచ్చటించారు. పాఠశాల విద్యార్థుల ఉత్సాహాన్నీ చూసిన ఎమ్మెల్యే రాము ప్రతి ఒక్కరితో సెల్ఫీలు దిగుతూ బాగా చదువుకోవాలంటూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారనీ ఎమ్మెల్యే రాము కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాసులు, డిజిటల్ లెర్నింగ్ తీసుకురావడంలో మంత్రి లోకేష్ కృషి ఎనలేనిది అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో మంత్రి లోకేష్ చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తున్నాయనీ ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. సమావేశంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, వి. వీర వెంకటేశ్వరరావు, విద్యా శాఖ అధికారులు రజిని, బాలాజీ, పాఠశాల హెడ్మాస్టర్ ప్రమీల రాణి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అల్లాడ శ్రీను, దేవరపల్లి కోటి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయాలకు పూర్వ విద్యార్థి ప్రోత్సాహం





**హనుమాన్ జంక్షన్,జూలై 24 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం అప్పనవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్‌లో పూర్వ విద్యార్థి మువ్వా రమేష్--రంగలక్ష్మీ దంపతులు విద్యార్థులకు మొత్తం రూ.50 వేల నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ.15 వేలు, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి రూ.10 వేలు, తృతీయ స్థానం ఇద్దరు విద్యార్థులు సాధించడంతో వారికి రూ.5 వేల చొప్పున, జూనియర్ కోకో రాష్ట్రస్థాయికి ఎంపికైన నలుగురు విద్యార్థులకు రూ.5 వేల చొప్పున నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మువ్వా రమేష్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించే విద్యార్థితో పాటు వారి తల్లి, తరగతి ఉపాధ్యాయుడిని హైదరాబాద్‌కు విమాన ప్రయాణం చేయించి నగరాన్ని చూపిస్తానని ప్రకటించారు. పూర్వ విద్యార్థి దాతృత్వాన్ని, పాఠశాలపై ఆయనకు ఉన్న అభిమానాన్ని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులకు "ఆశా కుటీర్ ఫౌండేషన్" అధినేత గుడేటి జీవన్ దంపతుల చేయుత

**పెనుగంచిప్రోలు,జూలై 24 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు, జడ్పీ హై స్కూల్స్ లో పదవ తరగతి పరీక్షల్లో మొదటి, ద్వితీయ ర్యాంకులు సాధించిన ఎస్సీ విద్యార్థులకు ఆశా కుటీర్ ఫౌండేషన్ అధినేత గుడేటి. జీవన్ దంపతులు ప్రోత్సాహం అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ డే లో భాగంగా ముళ్లపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన్నారు.. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆశా కుటీర్ ఫౌండేషన్ అధినేత గుడేటి. జీవన్. దంపతులు ఫస్ట్ క్లాస్ లో పాసైన విద్యార్థి జక్కులూరి నిఖిల్ కు పదివేల రూపాయలు, సెకండ్ వచ్చిన విద్యార్థిని జక్కులూరి ప్రియాంకకు ఐదువేల రూపాయలు మనీ ప్రైజ్ అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఊట్ల. నాగమణి, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు. స్కూల్ హెచ్ఎం వేల్పుల సుందర్ రావు పేరెంట్స్ చైర్మన్.




పగడాల పోతులూరయ్య. వీరయ్య కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు స్కూలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయి సాధ్యం

**-మినీ గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా జరిగిన మెగా పి.టి.ఏం. లో ప్రముఖులు మయూరి శ్యాం ఉద్బోధ**

**గూడూరు,జూలై 24 (వార్తాప్రభ) :** మినీ గురుకుల బాలికల పాఠశాల నందు "మెగా పి.టి.యమ్" కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొని తల్లి తండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు మీ పిల్లలను ఇష్టపడి చదివించినప్పుడే వాళ్ళు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వచ్చి సమాజంలో గౌరవం మైన జీవితం లభిస్తుందని అన్నారు ఇదేవిధంగా తల్లిదండ్రులుగా మీకు కూడా సమాజంలో గౌరవం వారి ద్వారానే లభిస్తుందని తెలిపారు. హెడ్మాస్టర్ కె వి రజని కుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల్య వివాహాల జరిపితే కలిగే నష్టాలను గురించి గంజాయి





మరియు మత్తు పదార్థాలు వాడితే కలిగే అనర్థాలు గురించి ప్రసంగించి ఆ తదుపరి అందరి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఆ తదుపరి మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో ప్రతి నెల క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదినాలను జూలై నెలలో జన్మించిన 10 మంది విద్యార్థునులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలిదండ్రులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ముఖ్య అతిథి మయూరి శ్యామ్ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు అందించడం జరిగింది. హెడ్ మాస్టర్ కె వి . రజని కుమారి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఆడంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లలిత, పద్మావతి, రాజేశ్వరమ్మ , చంద్ర, అంకమ్మ, కల్పన, నాగూరమ్మ, లావణ్య , రమణమ్మ , తల్లిదండ్రులు మరియు విద్యార్థునులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది....

# గొల్లపూడి జెడ్పీహెచ్, ఎంపీపీ పాఠశాలల్లో ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ





**విజయవాడ,జూలై 24 (వార్తాప్రభ) :** స్థానిక జడ్పీహెచ్, ఎం.పీ.పీ. గొల్లపూడి నిర్వహించిన తల్లిదండ్రులు – ఉపాధ్యాయుల సమావేశం కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని లిలి"బాబాసాహెబ్ అంబేద్కర్ సోషల్ ఆర్గనైజర్స్ ఎంప్లాయిస్ ఎ అన్‌ఎంప్లాయ్డ్ యూత్ ఐక్యవేదిక – బేస్అప్ అధ్యక్షులు గోనా నాగరాజు రిటైర్డ్ ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎమ్, ప్రధాన కార్యదర్శి శిఖినం షాలేము రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ --- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో చక్కని చేతిరాత నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు. "విద్యార్థులకు ఎంతటి విషయపరిజ్ఞానం ఉన్నప్పటికీ, పరీక్షల్లో దిద్దే వారికి సులభంగా అర్థమయ్యేలా అందమైన చేతిరాత ఉంటేనే మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుంది" అని తెలిపారు. పంపిణీ చేసిన నోట్‌బుక్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు: రామిశెట్టి వెంకట శేషగిరిరావు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కంభంపాటి వాసంతి ఉపాధ్యాయులు తెలుగు మాస్టారు శ్రీహరి పీడీఉస్సేన్ అహ్మద్ , ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్ !



**గుడివాడ,జూలై 24 (వార్తాప్రభ) :** భారతదేశంలో నీటిపారుదల రంగానికి ఎనలేని సేవలందించిన మహనీయ ఇంజనీర్ సర్ ఆర్థర్ థామస్ కాటన్ వర్ధంతి సందర్భంగా ఏఎన్ఆర్ కళాశాల యాజమాన్యం ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కళాశాల కమిటీ అధ్యక్షులు ఎల్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన మహనీయుడు సర్ ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. ఆయన దూరదృష్టి, ఇంజనీరింగ్ నైపుణ్యం, ప్రజాసేవా దృక్పథం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ కళాశాల కమిటీ కార్యదర్శి కె.ఎస్. అప్పారావు, ఏఎన్ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా. ఎ. రామారావు, ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరు లో మెగా పేరెంట్స్ సమావేశం




**పెడన,జూలై 24 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ 4.ా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పెడన మండల ప్రత్యేక అధికారి డి ఎల్ డి వో జె రామనాథం తహసీల్దార్ వహీదా రహమాన్ ఎంపిడిఓ కటకం శివప్రసాద్ ఎం ఈ వో వై వి హరనాథ్ టీడీపీ పెడన మండల అధ్యక్షులు శలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ పరసా నాగరాజు గ్రామ పెద్దలు క్రాంతి కుమార్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సత్యనారాయణ సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశంలో అధికారులు ఎస్ ఎం సి చైర్మన్ లక్ష్మీ ,ప్రధానోపాధ్యాయులు లీప్ యాప్ ప్రాముఖ్యతను, దీక్షా యప్,హాపీసీ కార్డ్స్ ప్రాముఖ్యతను వివరించిరి. తదుపరి 2025-26 విద్యాసంవత్సరము నందు అత్యంత ప్రతిభ కనపరచిన 500 పైన మార్కులు పొందిన 11 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్రామ పెద్దలు కానూరి వెంకట రంగదాసు ( పెదబాబు) జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నగదు ప్రోత్సాహమును అందించడం జరిగింది.

# ఆహ్లాదకరంగా, స్ఫూర్తిదాయకంగా మెగా పి.టి.ఎం. కార్యక్రమం





**రుద్రపాక,జూలై 24 (వార్తాప్రభ) :** మెగా పి.టి.ఎం.లో భాగంగా శుక్రవారం వందమంది తల్లిదండ్రులు హాజరైన కార్యక్రమంలో శ్రీ పిన్నమనేని వీరయ్య చౌదరి స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సుబ్బారావు ప్రారంభ ఉపన్యాసం చేయగా ఉదయం తల్లిదండ్రులని సాదరంగా ఆహ్వానిస్తూ, పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, తదనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, లెమన్ అండ్ స్పూన్ , మరియు తగ్గాఫ్ ఆర్ పోటీలు నిర్వహించని బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పోలిమెట్ల విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్ , ఎస్ఎంసి వైస్ చైర్మన్ సాగి సతీష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు యథావిధిగా



**కానుమోలు,జూలై 24 (వార్తాప్రభ) :** కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలోని గ్రామాల ప్రజలకు సబ్ రిజిస్ట్రార్ జయరాజు విజ్ఞప్తి చేశారు. కానుమోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్ట్రేషన్ సేవలను పొందాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నేరుగా కార్యాలయానికి వచ్చి సేవలు పొందాలని సబ్ రిజిస్ట్రార్ జయరాజు పత్రికా ప్రకటనలో కోరారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

● ఎస్ఎఫ్ఐ మైలవరం మండల కమిటీ డిమాండ్ ● మైలవరంలో బంద్ విజయవంతం






**మైలవరం,జూలై 24 (వార్తాప్రభ) :** నీట్ పేపర్ లీకేజ్ కు భాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం స్థానిక వివిఆర్ జూనియర్ కాలేజీ ఎదురుగా విద్యార్థు లు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సిహెచ్. సుధాకర్ మాట్లాడుతూ 2014 నుంచి దేశవ్యాప్తంగా 152 పరీక్షా పేపర్లు లీక్ అయ్యా యిఅని, నీట్ పేపర్ లీకేజ్ కారణంగా దేశవ్యాప్తం గా 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జవాబుదారీతనంగా వ్యవహరించాల ని గత నెల రోజులుగా దేశవ్యాప్తంగా ఆందోళన లు జరుగుతున్నాయని గుర్తుచేశారు. పర్యావరణ వేత్త సోనం వాంగుచుక్ నేటికీ హాస్పిటల్ లో ఆమరణదీక్ష కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 20వ తేదీ లక్షలాది మంది విద్యార్థులు శాంతి యూతంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం కదం తొక్కారనీ,విద్యార్థి, యువతపైన అత్యంత అమానవీయంగా లాఠీఛార్జ్ చేయడం దారుణమైన చర్యని అన్నారు. విద్యార్థులపై టియర్ గ్యాస్ ను ఉపయోగించి వేలాది మంది విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు వ్యవహరించడం హేయమైన చర్య అని విమర్శించారు. ఒక విద్యార్థిని హాస్పిటల్లో వెంటిలేషన్ పైన ఉన్నారనీ, విద్యార్థుల ప్రజాస్వామ్యంను కాపాడాలని, దేశ విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలని, నీట్ పరీక్షా విధానం రద్దుచేసి రాష్ట్రాల వారిగా మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించాలని కొరుతూ, నీట్ తదితర పరీక్షా పత్రాల లీకేజ్ పై ప్రభుత్వం నైతిక భాద్యత వహించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోజ్ 24వ తేదీన తలపెట్టిన దేశ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు మన రాష్ట్రంలో సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని, విద్యార్థులను,విద్యాసంస్థలను కోరారు.

**మైలవరంలో బంద్ విజయవంతం:** నీట్ పేపర్ లీకేజ్ పై దేశవ్యాప్తంగా తలపెట్టిన బంద్ లో భాగంగా ఎస్ఎఫ్ఐ మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన బంద్ విజయవంతం అయ్యింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు సిహెచ్. సుధాకర్ వెల్లడించారు. దేశ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంద్ కి సహకరించిన ప్రైవేట్ మరియు ప్రభుత్వ విద్యాసంస్థల అందరికీ సుధాకర్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇటువంటి పేపర్ లీకేజ్ జరగ కుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులను ఉగ్రవాదుల చిత్రీకరించినందుకు అలాగే మతోన్మాదాన్ని పులిమేందుకు ప్రయత్నం చేస్తున్న విచ్ఛిన్నకర శక్తులను తిప్పికొట్టేందుకు విద్యార్థుల తల్లిదండ్రు లు అంత ఆలోచించి ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఏపీ ప్రభుత్వం పేరెంట్స్ మీటింగ్ పెట్టి ఏం సాధించిందని ప్రశ్నించారు. విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వంతో ఏపి సర్కార్ చేయి కలిపి విద్యార్థులకు ద్రోహం చేస్తుందని అన్నారు. తక్షణమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తు అని భవిష్యత్ తరాల విద్యకు మూలమని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మైలవరం మండల అధ్యక్షులు కొండిశెట్టి సురేష్, భీమవరపు మణికుమార్, వివిఆర్ జూనియర్ కాలేజ్ కన్వీనర్ షేక్. ఆఫ్రిన్, సాగర్, చరణ్, జస్వంత్, చైతన్య,ఎస్ శివకృష్ణ, పి మధు, సాత్విక్, బి.దీపక్, ఎస్ శశి హర్ష, జె.సాగర్, పి.సిద్ధు,ఎ.దుర్గారావు, జి.యోగేష్,ఇ.బాలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి ఖర్చుల నిమిత్తం లింగారెడ్డి పాలెం పిఏసిఎస్ ఆర్థిక సహాయం

– చైర్ పర్సన్ కోట సుబ్బారావు చేతుల మీదుగా నగదు అందజేత

**కోడూరు,జూలై 24 (వార్తాప్రభ) :** లింగారెడ్డి పాలెం పిఎసిఎస్ లో క్రాఫ్ లోన్ పొందిన కారంకి వెంకయ్యమ్మ మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులకు లింగారెడ్డి పాలెం పిఏసిఎస్ చైర్ పర్సన్ కోట సుబ్బారావు చేతుల మీదగా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మట్టి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా కోట సుబ్బారావు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా పిఏసిఎస్ అండగా ఉంటుందని, పిఏసిఎస్ లో క్రాఫ్ లోన్ పొంది మరణించిన వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మట్టి ఖర్చులు నిమిత్తం అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సభ్యులు ఊప్పాల కోటేశ్వరరావు, నల్లూరి భూశంకరరావు,



సీఈఓ పులిగడ్డ శాంతి స్వరూప్ తో పాటు రైతులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయి విజేత గుణకాంత్‌కు శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఘన సత్కారం



**హనుమాన్ జంక్షన్, జూలై 24 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామానికి చెందిన లంకా మణికాంత్--సుజాత దంపతుల కుమారుడు లంకా గుణకాంత్ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి తిరువనంతపురంలోని IIST (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ)లో సీటు సాధించిన సందర్భంగా శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్--శ్రీదేవి దంపతులు, వారి కుమార్తె డాక్టర్ స్వరాజ్యం విద్యార్థిని, అతని తల్లిదండ్రులను ఘనంగా సత్కరించి అభినందించారు. గుణకాంత్ సాధించిన విజయం గ్రామానికి గర్వకారణమని కొనియాడుతూ, మరెందరో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీరమాచనేని బుజ్జి, యార్లగడ్డ సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రూథర్ పాల్, అక్కినేని రాఘవేంద్రరావు, గొట్టాపు వాసుదేవరావు, షేక్ సైదా, ఎస్.వి. శేషాచలపతి తదితరులు పాల్గొని గుణకాంత్‌ను అభినందించారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించండి

-అంటు వ్యాధులను అరికట్టండి.



**మచిలీపట్నం,జూలై 24 (వార్తాప్రభ) :** డ్రై డే సందర్భంగా నగరంలోని నిజాంపేట గానుగకోట్టు సెంటర్ లో జిల్లా మలేరియా అధికారిణి జ్ఞానశ్రీ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా .ఏ సుబ్రహ్మణ్యం శుక్రవారం సందర్శించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు హెల్త్ సూపర్వైజర్ రాఘవేంద్రరావు ఎ ఎన్ ఎం ఆశా వర్కర్స్ సిబ్బంది ఇంటి ఇంటికి తిరిగి దోమలు రాకుండా జాగ్రత్తలు పరిసరాల సుభ్రత చేయించారు. అలాగే దోమల నివారణకు మురుగు నీటిపై స్ప్రయింగ్ చేయించారు.

# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు.. కారణం ఇదే!

**విజయవాడ, జూలై 24 (వార్తాప్రభ) :** దేశ రాజధాని ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. ట్రేడర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు వెలువడటంతో ఈ పతనం నమోదైంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ నివేదికల ప్రకారం, ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజే రూ. 2,000 తగ్గి రూ. 1.47 లక్షలకు చేరుకుంది. అదేవిధంగా, కిలో వెండి ధర రూ. 5,000 పతనమై రూ. 2.24 లక్షల వద్ద స్థిరపడింది. దేశీయ మార్కెట్‌లో కొనుగోళ్లు మందగించడం కూడా ధరల తగ్గుదలకు ప్రధాన కారణంగా నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు 4,063 డాలర్ల వద్ద, వెండి ఔన్సుకు 58.59 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ముడి చమురు ధరలు స్థిరంగా ఉండటం, అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ స్వల్పంగా తగ్గడం వంటి పరిణామాలు కూడా పసిడి మార్కెట్‌పై ప్రభావం చూపాయి.

# నేడు విద్యుత్ అంతరాయం




**కోడూరు, జూలై 24 (వార్తాప్రభ) :** శనివారం మంత్లీ షెడ్యూల్ మె-యింటెనెన్స్ లో భాగంగా 33 కెవి లైన్ పై వాలి ఉన్న చెట్టు కొమ్మలను ట్రిమ్ చేయు కారణంగా మరియు సబ్ స్టేషన్ల మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 09.00 నుండి 12.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఉయ్యూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బి. వి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అన్నదానం కు 11వేల 116/ రూపాయలు విరాళం..



**పెనుగంచిప్రోలు,జూలై 24 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో జరుగు అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం నాగోల్ కు చెందిన మేకపోతుల కృష్ణదీప్ ,కీర్తి దంపతులు వారి కుమారుడు వశిష్ట పుట్టినరోజు సందర్భంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారినిత్య అన్నదాన పథకమునకు 11,116 రూపాయలు విరాళంగా అందజేశారు,వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు..

# రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వివిధ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..

-పలువురు వక్తల స్ఫూర్తిదాయక సూచనలు




**పెనుగంచిప్రోలు,జూలై 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వివిధ పథకాలను సరిగా వినియోగించుకొని పిల్లలు క్రమశిక్షణ అలవర్చుకుంటూ చదవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన గ్రాండ్ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావు అధ్యక్షతన జరిగింది. అతిథులుగా హాజరైన జడ్పిటిసి సభ్యురాలు ఊట్ల నాగమణి, యంపిపి మార్కంపుడి గాంధీ, మాజీ జడ్పిటిసి సభ్యులు కాకాని శ్రీనివాసరావు తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారి బాధ్యత నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. పాఠశాల దాత స్వామి గోపాలరావు సొంత నిధులతో కట్టించిన స్టేజిని అతిధులు ప్రారంభించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అసత్యం చెప్పరాదని, విలువలకు కట్టుబడి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తహశీల్దార్ కళ్యాణి, యం ఈ ఓ. డి రవీందర్ లు అన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయుల సొంత ఖర్చుతో యూనిఫామ్ దుస్తులు అందజేశారు. తెలుగు, సైన్సు సబ్జక్టులలో మంచి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి ముచ్చింతాల పిల్లల కోసం బస్ సౌకర్యం ఏర్పాటు చేసిన శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య కి ,జిల్లా పరిషత్ నిధులు పాఠశాలకు ఇప్పించిన జడ్పిటిసి సభ్యురాలు ఊట్ల నాగమణి కి ప్రధానోపాధ్యాయుడు బాబూరావు కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి సమావేశానికి హాజరు అయిన తల్లిదండ్రులు అందరికీ ప్రత్యేక భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముక్కా సత్యనారాయణ, వేగినేటి వెంకటరమణ, పి ఉష, నల్లూరి పద్మ, రాఘవరావు, గజ్జి శ్రీనివాస్, భారతి, స్వర్ణలత, ఎల్ త్రివేణి, వాణి , జి వెంకటేశ్వరరావు, స్వాతిశిల్ప, శ్రీదేవి, కమల తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం కు 18 వేలు విరాళం



**పెనుగంచిప్రోలు,జూలై 24 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు నిత్య అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం కలకోట గ్రామ వాస్తవ్యులు జాజిని పుల్లయ్య చెంచులక్ష్మి దంపతులు డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి లీలా కుమార్ సూచనల మేరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 18 వేల రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు అందజేశారు, వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు...

# బాల కృష్ణ త్వరగా కోలుకోవాలని అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు..



**విజయవాడ కృష్ణలంక,జూలై 24 (వార్తాప్రభ) :** సినీ నటుడు నంద మూరి బాల కృష్ణ అనారోగ్యం నుండి త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యం తో రావాలని ఆకాంక్షిస్తూ అమ్మ వారి దేవాలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 వ డివిజన్ అధ్యక్షులు కొక్కెర తిరుపతయ్య పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజలు జరిపించారు.? ఎమ్మెల్యే బాల కృష్ణ ఎల్ల వేళలా ప్రజల శ్రేయస్సు కోరే వ్యక్తి. ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యం తో తిరిగి వచ్చి, మళ్లీ ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆ అమ్మవారిని వేడుకున్నాము. అమ్మవారి దివ్య ఆశీస్సులు బాల కృష్ణ పై ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుణ్ణి ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్‌లో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర




**హనుమాన్ జంక్షన్,జూలై 24 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్‌లోని ఏలూరు రోడ్డులో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపం నుంచి శ్రీ జగన్నాథ రథయాత్ర గురువారం రాత్రి వైభవంగా ప్రారంభమైంది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు, మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు, ఐవీఎఫ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తవ్వా పూర్ణచంద్రరావు బంగారు చీపురుతో పురవీధులను శుభ్రపరిచి రథయాత్రను ప్రారంభించారు. ముందుగా పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం రథయాత్ర ఏలూరు రోడ్, గుడివాడ రోడ్, విజయవాడ రోడ్, నూజివీడు రోడ్ల మీదుగా భక్తిశ్రద్ధలతో సాగింది. మహిళలు కోలాట ప్రదర్శనతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పైడి సుధాకర్, చామర్తి రాంబాబు, కొనకళ్ల రాజశేఖర్, నారికిమల్లి ప్రసాద్, చామర్తి లోకనాథ్, వెత్స వెంకటేశ్వరరావు, బొమ్మిశెట్టి రామారావు, చింతా మురళీకృష్ణ, చలసాని ఆంజనేయులు, చలమలశెట్టి రమేష్‌బాబు, సుంకర సుభాష్ చంద్రబోస్, కాకాని అరుణ, నండూరి సత్య వెంకటేశ్వర శర్మ, వేమూరి శ్రీనివాసరావు, గూడవల్లి చిన్నా తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.


# పల్లెపాలెం హైస్కూల్ నందు సందడిగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం..



**కృత్తివెన్ను,జూలై 24 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెం నందు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం 4.0 ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు టీవీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను ఒక్కొక్కటిగా వివరించి, పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించడం జరిగింది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాశ్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ముఖ్యమని ఒత్తిడి ఆందోళన భయం వంటి సమస్యలు ఎక్కువైతే పిల్లలు చదువుపై దిష్టి పెట్టలేరని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రేమగా చేరదీసి చక్కటి సూచనలు ఇవ్వాలని వారికి మార్గదర్శకులుగా మెలగాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటిసారిగా పాఠశాలలో మానసిక ఆరోగ్య కెరీర్ కౌన్సిలర్లను నియమించి చరిత్ర సృష్టించిందని అన్నారు. చదువు ,కళలు నాయకత్వం వంటి రంగాలలో ఎదగాలంటే మానసిక ధైర్యం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మోకా రామకృష్ణ గ్రామ పెద్దలు దాతలు పెద సింగు రామాంజనేయులు,నాగిడి చెన్నకేశవరావు ,బొడ్డు లక్ష్మీనారాయణ ,మోక సత్యనారాయణ ,మోకా బాలచంద్రరావు , తల్లి తండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు నాణ్యమైన భోజనం అందించటమే ప్రభుత్వం లక్ష్యం...

-18 వ డివిజన్ అధ్యక్షులు కొక్కెర తిరుపతయ్య



**విజయవాడ కృష్ణ లంక,జూలై 24 (వార్తాప్రభ) :** విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని రాణిగారి తోట,18 వ డివిజన్ లో ఉన్నా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించబడింది. విద్యాశాఖ మంత్రి లోకేష్ , తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచనల మేరకు 18 వ డివిజన్ అధ్యక్షులు కొక్కెర తిరుపతయ్య పాఠశాలను సందర్శించారు. ?విద్యార్థులకు విద్యాశాఖ ద్వారా అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, చిన్నారులతో కలిసి ఆయన భోజనం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ కార్పొరేటర్ సిద్ధం నాగేంద్ర రెడ్డి, పీరు బాబు, దుర్గారావు, మద్రి రామణ,బలగాని శ్రీను, తలపాటి ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188